మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి



# ఉత్తమ ఆసుపత్రిగా రూపుదిద్దాలి

▸ కలెక్టర్ విజయేందిర బోయి, ఎంపి డి.కె.అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి




**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ఉత్తమ ఆసుపత్రిగా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వి జయేందిర బోయి అన్నారు. బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి పై సమీక్షించారు. ఆసుపత్రిలో డ్రైనేజీ,ఎలక్ట్రిక్ పనులు, ఆసుపత్రిలో స్పెషల్ రూంలు అద్దెకు, రోగులకు సేవలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యులు డి.కె.అరుణ, శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ గత సమావేశం లో తీసుకున్న నిర్ణయాలపై చర్యలు, ఆసుపత్రి అభివృద్ధి కి తీసుకోవలసిన చర్యల పై సమీక్షించారు. ఆసుపత్రి లో డ్రైనేజీ,ఎలక్ట్రిక్ పనులకు టి.ఎస్. ఎం. ఐ.డి.సి ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో 10 వేల లీటర్ల సామర్థ్యం కల శిధిలా వస్థకు చేరిన పాత ఓవర్ హెడ్ ట్యాంక్ స్థానంలో కొత్త ఓవర్ హెడ్ ట్యాంక్ మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు ద్వారా నిర్మాణం చేయాలని సూచించారు. ఆసుపత్రి ముందు పెద్దగా పెరిగిన చెట్లు వేర్లు భవనం లోపలికి వెళ్ళి భవనం కు ప్రమాదం ఉన్నందున చెట్లను తొలగించేందుకు అనుమతికి అటవీ శాఖ అధికారులకు లేఖ రాయాలని సూచించారు. ఆసుపత్రి లో స్పెషల్ రూంలు రోగులకు అద్దెకు ఇచ్చేందుకు కమిటీ లో నిర్ణయం తీసుకు న్నారు. 7 సింగిల్ రూంలు, 2 షేరింగ్ రూంలు రోగులకు సింగిల్ రూం





2లో

# పదిలో విద్యార్థులు 10/10 సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

## - యాక్షన్ ప్లాన్ పై కలెక్టర్ ప్రత్యేక చర్యలు - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**అలంపూర్ మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం వడ్డేపల్లి మండలంలోని శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పదవ తరగతి యాక్షన్ ప్లాన్‌పైఅలంపూర్ నియోజక వర్గంలోని అన్ని మండలాల ప్రధానోపాధ్యాయులు, విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలాలవారీగా విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం చేపడుతున్న

మిగతా 2లో

# సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

## - ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలంలోని రైతు వేదికలో బుధవారం నాడు అధికారులు, మండలం లోని వివిధ గ్రామాల ప్రజలతో ముఖాముఖి, సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా గ్రామాల్లోని సమస్యలను ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో అట్టి సమస్యలపై అధికారులతో చర్చించి, పలు సమస్యలను తక్షణం పరిష్కరించి, మిగతా సమస్యలను నోటిఫై చేసుకున్నరు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గం లో ప్రతి గ్రామం గ్రామంలోని ఎటువంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కారం చేసే విధంగా చొరవ తీసుకుంటామని ప్రజల గ్రామాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడు నిరంతరం కృషి చేస్తుందని ప్రజల సంక్షేమమే

మిగతా 2లో

# సంబురంగా వనపర్తి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



- స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేసిన 559 మంది యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు
- శాలువాలు పూల బొకేలకు బదులు.. నోటు పుస్తకాలు పెన్నులు అందజేసిన అభిమానులు
- అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో 52 కేజీల భారీ కేకును కట్ చేసిన ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి 52వ జన్మదిన వేడుకలు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రం తో పాటు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రల ల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న మెగా రెడ్డి అభిమానులు బుధవారం ఉదయమే వనపర్తి జిల్లా కేంద్రంలోని తిరుమల హిల్స్ లోని మెగా రెడ్డి ఇంటికి పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు

2లో





# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## - స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
## - ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ కు ఛాంబర్ నుండి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలతో ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల

మిగతా 2లో

## పదిలో విద్యార్థులు 10/10 సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

యాక్షన్ ప్లాన్,తీసుకుంటున్న ప్రత్యేక చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా అక్షరాస్యతలో పురోగతి సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో జిల్లా 32వ స్థానంలో ఉన్నామని,ఈ సంవత్సరం కనీసం 8 స్థానాలు మెరుగుపరచి ఉత్తమ స్థాయిలో నిలవాలని లక్ష్యంగా పెట్టుకుని ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.పదవ తరగతి 100% ఉత్తీర్ణత కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల ప్రిపరేషన్ కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను అధ్యయనం చేయించాలన్నారు. విద్యార్థులు గైర్హాజరు కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని,రెండు నెలల కఠిన సాధనతోనే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని అన్నారు.ప్రతీ పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి,10/10 సి. జి .పి .ఏ. సాధించేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని,అలాగే ఫెయిల్ అయ్యే విద్యార్థులను ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఉపాధ్యాయుల కొరతను డి.ఎస్సీ,విద్యా వాలంటీర్ల ద్వారా నియమించడం జరిగిందన్నారు.పాఠశాల స్థాయిలో విద్యా నాణ్యత,భోజనాల నిర్వహణ వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డి.ఈ.ఓ అబ్దుల్ గని, అన్ని మండలాల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన తహశీల్దార్



**కోస్గిమేజర్ న్యూస్:**ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యతో పాటు మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని కోస్గి మండల తహశీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. బుధవారం కోస్గి మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనిలో రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు కావలిసిన వనరులను సమకూర్చుతుందని వాటిని సక్రమంగా అమలు చేసేందుకు ప్రధానోపాధ్యా యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజన వివరాలు తెలుసుకుని, రిజిస్టర్‌లను పరిశీలించిన తరువాత విద్యార్థులతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ సుభాష్,హనుమంతు తదితరులు ఉన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వారీగా భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు జిల్లాలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు కావలసిన ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల ఎంపికకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న భూములను కూడా గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటికే స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి ద్వారా అనేక రకాల వ్యాపారాలను నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో రుణ సదుపాయాలను కూడా కల్పించడం జరిగిందని, అదే తరహాలో మహిళా స్వయం సహాక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచి, గ్రామీణ ప్రాంతా అవసరాలతో పాటు మిగిలిన విద్యుత్తుతో ఆదాయ వనరులను సమకూర్చేలా భూసేకరణతో పాటు మహిళా సంఘాల సభ్యుల గుర్తించి జిల్లాలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు ఉప ముఖ్యమంత్రి ,మంత్రులకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** కోయిల్‌సాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నిరుపేద కుటుంబానికి చెందిన హరిజన్ రాజయ్య అనారోగ్యకారణంగా మరణించిన విషయాన్ని జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సూచన మేరకు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మనోధర్యం చెప్పి మట్టి ఖర్చుల నిమిత్తం వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి మృతి చెందిన హరిజన్ రాజయ్య భౌతిక దేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కోయిల్ సాగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్, కథలయ్య, రాజు గౌడ్, చందు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, టి ఆంజనేయులు, లాలు, జి చంద్రశేఖర్, జి మోహన్, అబ్దుల్, కొండ రామచంద్రయ్య, విష్ణుమూర్తి, ముక్కిడి బాలయ్య, రవి, ఒన్నడి రాజు పాల్గొన్నారు.

# అధికారం తలకెక్కొద్దు : బిజెపి మరికల్ మండల నాయకుడు రాజేశ్



**మరికల్ మేజర్ న్యూస్:** అధికారం శాశ్వతం కాదని అధికారాన్ని తల్కెక్కించుకోవద్దని మరికల్ మండల బిజెపి నాయకుడు రాజేశ్ యాదవ్ ఒక ప్రకటనలో హితవపలికారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు రౌడీల్లాగా వ్యవహరిస్తూ రాళ్లతో కర్రలతో చేసిన దాడిని చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది పిరికిపిందల చర్య. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ తన తీరును మార్చుకోక పోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రె స్ కార్యకర్తలు రాష్ట్ర బీజేపీ ఆఫీస్ గేటు వద్ద దాడికి పాల్ప డటం దుర్మార్గం అన్నారు. బీజేపీ కార్యాలయం ముందు వరకు చేరుకుని రాళ్లు, కర్రల తో కాంగ్రెస్ గూండాలు పోలీ సుల సమక్షంలో, ఆఫీస్ పైన, బీజేపీ కార్యకర్తలపైన దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలకు, భౌతిక దాడులకు తావు లేదన్నారు. ఇలాంటి రాజకీయాలకు మేం పూర్తి వ్యతిరేకమని తెలంగా ణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి కక్షపూరిత, ద్వేషపూరిత రాజకీయాలు రాష్ట్రంలో పెరిగిపోయాయనీ అన్నారు. గతంలో సొంత పార్టీకి చెందిన ముఖ్యమం త్రులను గద్దెదించేందుకు మతకల్లోలాలు సృష్టించిన దుర్మార్గమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీ సొంతం అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే అసమర్థ పాలనతో ప్రజల్లో ఆదరణ కోల్పోతున్న తరుణంలో అసహనంతో ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోందన్నారు. ఇలాంటి దాడులను ఆపక పోతే ఆ తర్వాత తలెత్తే పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. పోలీసుల సమ క్షంలో బీజేపీ కార్యాలయంపై దాడిచేసిన మా కార్యకర్తలను గాయప రిచిన విషయం ముఖ్యమంత్రికి ఇంతవరకు తెలియదా ఎందుకు స్పందించలేదని అని ప్రశ్నించారు.అసహనం కోల్పోయి మీరు చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తలు తిరగబడితే దేశం లో కాంగ్రెస్ కు ఉన్న కొద్దిపాటి నాయకులు తిరుగలేని పరిస్థి తులు ఏర్పడుతాయనీ అన్నారు. రాష్ట్రంలో ఈ రకమైన దాడులతో భవిష్య త్తులో జరగబోయే పరిణా మాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. మా సహనాన్ని అసమర్థతగా భావించొద్దు మేం హింసా రాజకీయాలను ప్రోత్సహిం చం. అలాగని మాపై దాడులు చేస్తే ఊరుకోం ఎవరి వ్యాఖ్యలైనా మీకు నచ్చకపోతే నిరసన తెలియజేయాలి కానీ కార్యాలయంపై భౌతికంగా దాడి చేయడం, రాళ్లు, కర్రలతో దాడికి దిగడం సరికాదన్నారు.ఇకనైనా పద్దతి మార్చుకోవాలని హితవపలికారు.

## జిల్లెల్ల - యంగంపల్లి గ్రామాల మధ్య రోడ్డు పరిశీలన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లెల్ల, యంగంపల్లి గ్రామాల మధ్య రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రెండు కోట్ల నిధులు మంజూరయ్యాయి. బుధవారం జిల్లెల్ల మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, డీఇ లింగం, ఏ ఇ షబ్బీర్‌లతో కలిసి రెండు గ్రామాల మధ్య గల రోడ్డును పరిశీలించారు. త్వరలోనే పనులు చేపడుతున్నట్లు వారు వివరించారు, ఈ కార్యక్రమంలో ఇరువు గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ లక్ష్యమని.వారు అన్నారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు.మండల అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, దేవరకద్ర మండలాధ్యక్షుడు అంజిల్ రెడ్డి, తాహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు , ఆర్డబ్ల్యూఎస్ ఎఇ కీర్తి, విద్యుత్ శాఖ ఏఈ భగవంతయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ , ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు మరియు వివిధ శాఖ అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సంబురంగా వనపర్తి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)



తెలిపారు అనంతరం వనపర్తి సమీపంలోని చేయూత అనాధాశ్రమంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు అక్కడ విద్యార్థులకు దుస్తులు నోటు పుస్తకాలు పెన్నులు అందజేశారు అక్కడి నుండి తాను ఎంతో ఇష్టదైవంగా భావించే ఖిల్లా గణపురం మండలంలోని గట్టు కాడిపల్లి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సతి సమేతంగా వెళ్లిన ఎమ్మెల్యే దంపతులు అక్కడ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ వేద పండితులు వేద మంత్ర చరణములతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అక్కడినుండి ఖిల్లా గణపురం మోడల్ స్కూల్ లో విద్యార్థులతో కలిసి జన్మదినని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఘనంగా మేఘారెడ్డి ఆయన సతీమణి తూడి శారద దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడినుండి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు అనంతరం వనపర్తి గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేశారు అక్కడి నుండి వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ( ప్రజా భవన్) లో కార్యకర్తలు నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొన్నారు 52వ జన్మదిన సందర్భంగా కార్యకర్తలు తయారుచేసిన 52 కేజీల కేకును కట్ చేశారు. కేవలం ఒకే ఒక్క పిలుపుతో ఇంత పెద్ద మొత్తంలో పెద్ద ఎత్తున తరలివచ్చి 559 యువత రక్తదానం చేయడం వనపర్తి చరిత్రలో ఇదే ప్రధమంగా నిలిచింది.. గతంలో ఏ నాయకుని జన్మదిన సందర్భంగా కూడా ఇంత పెద్ద మొత్తంలో రక్తదానం చేయలేదు.. సంఖ్య నమోదు కాలేదు.. వైద్య సిబ్బంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఇంత పెద్ద మొత్తంలో రక్తదానం చేసినందుకు ఎమ్మెల్యే మెగా రెడ్డి యువత.. అభిమానులను ప్రత్యేకంగా అభినందించారు.. బుధవారం సాయంత్రం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి జన్మదినాన్ని జరుపుకు న్నారు అక్కడ విద్యార్థుల కోసం పాఠశాలకు ఎమ్మెల్యే నోటు పుస్తకాలు టీవీని బహుకరించారు.. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి. మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి సత్య శిలా రెడ్డి తంబలి రఘు ప్రసాద్ నియోజకవర్గ యువ నాయకులు సాయి చరణ్ రెడ్డి పెబ్బేరు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఖిల్లా ఘనపురం మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ వెంకటస్వామి నాయకులు చీర్ల చందర్ సత్యం సాగర్ పర్వతాలు. తిరుపతి రెడ్డి పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ శ్రీనివాస్ రెడ్డి చిన్నమందడి మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ గట్టు యాదవ్ సుంచరమని వెంకటయ్య పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి అమ్మపల్లి మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర్ రెడ్డి బాలు మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య గౌడ్ టైలర్ రవి కుమ్మరి రాఘవేందర్ వివేక్ సాగర్ డీలర్ శ్రీను శ్రీశైలం యాదవ్ చందు లక్కాకుల సతీష్ కోట్ల రవి కౌన్సిలర్ నక్క రాములు ఎల్ఐసి కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఆసుపత్రిగా రూపుదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి)

రోజుకు 1000 రూ. ల చొప్పున,షేరింగ్ స్పెషల్ రూం లు రోజుకు 500 రూ.ల చొప్పున రెంట్ నిర్ణయించారు. ఆసుపత్రిలో జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులలో పని చేస్తున్న 6 గురు కార్డియాలజీ డాక్టర్ లు ఉచితంగా రోగులకు సేవలు సంక్రాంతి నుండి రెండు గంటలువారంకు ఒకరు చొప్పున అందుబాటులో ఉంటారని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా.రాం మోహన్ సమావేశంలో తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న బోధన ఆసుపత్రి భవనం త్వరగా నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి సమావేశం లో పాల్గొన్న మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు డి.కె.అరుణ మాట్లాడుతూ బోధనా ఆసుపత్రి నూతన భవనం త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలుప్రాంతాల నుండి గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ సంఖ్యలో రోగులు వస్తారని,ప్రతి పేద వానికి వైద్యం అందించాలని అన్నారు.జిల్లా జనరల్ ఆసుపత్రిని వచ్చే4 సంవత్సరంలలో ఉత్తమ ఆసుపత్రిగా రూపొందించేందుకు కార్యాచరణ రూపొందించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్రాల నిధులు వినియోగించుకో వాలని అన్నారు. స్పెషల్ రూం లు రోగులకు అద్దెకు ఇచ్చేందుకు మోడల్‌గా చేశారు. ఇంకా ఎక్కువగా సేవలు అందించాలని అన్నారు. సోలార్ లైటింగ్‌కు, అంబులెన్స్‌కు నిధులు అందించేందుకు సమావేశంలో తెలిపారు. పరిశ్రమలతో సమావేశం ఏర్పాటు చేసి సి.ఎస్.అర్ నిధులతో పాఠశాలలు, ఆసుపత్రి, త్రాగునీరు నిధులు మంజూరు కోరాలని సూచించారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ ఆసుపత్రిలో సేవలు హైదరాబాద్‌కు తగ్గ రీతిలో అందించే విధంగా భవిష్యత్తులో రాష్ట్రంలో నే ఉత్తమ ఆసుపత్రిగా మహబూబ్ నగర్ ఆసుపత్రి అభివృద్ధి చేయుటకు తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అత్యవసర పనులు నిమిత్తం 10 లక్షల రూపాయల నిధులు అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తొలుత ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎం.పి. డి.కె.అరుణ, శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి లు కార్డియాలజీ హబ్ ను, మాతా శిశు విభాగం (ఎంసిహెచ్) వార్డు ను, ఇఎన్టీ ఆపరేషన్ థియేటర్‌ను, ఓటి కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, డాక్టర్ సామ్యూల్, లయన్ నటరాజ్, డాక్టర్.జె.రాంమోహన్, డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ, సూపరిండెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సహకార సంఘాల బలోపేతానికి పటిష్ట చర్యలు

## - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** బుధవారం జిల్లాలో ప్రాథమిక వ్యవసాయసహకార సంఘాల(పీఏసీఎస్) బలోపేతానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను అదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ కే సీతారామారావుతో కలిసి కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ చాంబర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ , మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సహకార కమిటీ అనేది జిల్లా స్థాయిలో కీలకమైనది తన పరిధిలోని సహకార రంగం యొక్క అభివృద్ధి మరియు వృద్ధిని పర్యవేక్షించడం మరియు ప్రోత్సహించడం బాధ్యత వహిస్తుందని, జిల్లాలోని సహకార సంస్థల అభివృద్ధికి ప్రణాళికలు మరియు వ్యూహాలను రూపొందిస్తు జిల్లాలోని వివిధ సహకార సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేసుకుంటూ సహకార సంస్థలకు సంబంధించిన ప్రభుత్వ విధానాలు మరియు కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్,తెలిపినారు. ప్రతి సంవత్సరం దేశంలో ఉన్న 34 రాష్ట్ర సహకార సంఘాల ద్వారా దాదాపు 5 లక్షల కోట్ల రుణాల పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. సహకార సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. సహకార సంఘాల బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా సహకార అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అధికారి కన్వీనర్ గా 11 మంది సభ్యులతో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లాలో 23 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 235 మత్స్యకార సహకార సంఘాలు, 143 డెయిరీ సంఘాలు ఉన్నాయన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కిసాన్ సమృద్ధి కేంద్రాలు, కామన్ సర్వీస్ కేంద్రాలను మన నాగర్ కర్నూల్ జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, ధాన్యం నిల్వల కేంద్రం నిర్మాణ ప్రణాళిక దిశగా, సీడ్స్ సొసైటీ లో సహకార సంఘంలో ఉన్న రైతులు రిజిస్టర్ చేయించుకున్నారన్నారు. జిల్లాలో ఉన్న మత్స్య సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి జిల్లా ఫెడరేషన్ ఏర్పాటు చేశామని, మత్స్య సహకార సంఘాల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా డెయిరీ సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి నివేదికలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థలకు జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ లకు అవసరమైన లింకేజ్ ఏర్పాటు చేయాలని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల,మత్స్య సహకార సంఘాలు, డెయిరీ సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేసి వాటి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో అవసరమైన వసతులు కల్పించాలని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రఘునాథరావు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా మత్స్యశాఖ అధికారిని డాక్టర్ రజిని, జిల్లా డైరీ డెవలప్మెంట్ అధికారి ధనరాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను శర వేగవంతంగా పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్






**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల కేంద్రంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ విస్తృత పర్యటన చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని పెండింగ్ పనులను నాణ్యతతో కూడిన విధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెద్దవాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను పరిశీలించి,అంబేద్కర్ చౌక్ నుండి ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్-వెజ్ మార్కెట్‌కి నేరుగా వెళ్లే రహదారిని మూసివేసి ట్రాఫిక్ కోసం డివైడర్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.ప్రజలకు రాకపోకలో ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్-వెజ్ మార్కెట్ పనుల పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.మార్కెట్‌కి అనుబంధంగా ఉండే ప్రవేశ రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.గద్వాల నుంచి ఐజా వరకు రోడ్డు మరమ్మతులు పరిశీలించి,రోడ్డు పనుల నాణ్యతను పరిశీలించారు. గద్వాల,ఐజ మునిసిపాలిటీలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రహదారులు,సీసీ రోడ్డు పనుల ప్రస్తుత స్థితిని చూసి,ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనులను సమాంతరంగా వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గద్వాల,ఐజా ప్రవేశదారుల వద్ద ఉన్న రహదారి పనులను ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పూర్తిచేయాలని సూచించారు.ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిప్సల్ చైర్మన్ చిన్న దేవన్న, మున్సిపల్ కమీషనర్ రాజయ్య,ఆర్అండ్‌బీ ఈఈ ప్రగతి, కిరణ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# న్యాయ సేవలు గ్రామీణ స్థాయికి విస్తరించాలి - జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి బి.పాపిరెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా అందిస్తున్న న్యాయ సేవలను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లాలని జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి బి పాపిరెడ్డి సూచించారు. బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని సమావేశ మందిరంలో మనోన్యాయ్ లీగల్ సర్వీసెస్ యూనిట్ సభ్యుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో న్యాయ సేవలు ఇంకా ప్రజలకు చేరడం లేదన్నారు.ప్యార లీగల్ వాలంటీర్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలను అందించేందుకు కృషి చేయాలన్నారు. న్యాయ సేవా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు.లీగల్ ఎయిడ్ క్లినిక్ నిర్వహణ, రాజీమార్గంలో కేసుల పరిష్కారం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చట్టాలపై అవగాహన లేకుండా క్షణికావేశాల్లో ఇబ్బందుల పాలవుతున్న ప్రజలకు పారా లీగల్ వాలంటీరీలు చట్టాలపై అవగాహన కల్పించి తగు సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మనోన్యాయం కమిటీ బ్యానర్ ను విడుదల చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అల్తాఫ్, సిడిపిఓ నర్మదా, సఖి లీగల్ కౌన్సిలర్ అరుణ, ఎన్జీవో లు చంద్రశేఖర్, మహేందర్, ప్యారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి డిఈఓ ఏ రమేష్ కుమార్



**వంగూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో కృత్యా ధార విధానం ద్వారా ఉపాధ్యాయులంతా తరగతి బోధనచేసి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర బాలికల ఉన్నత పాఠశాలలు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల తో పాటు కొండారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈవో రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. కొండారెడ్డిపల్లి పాఠశాలలో 10వ తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన ప్రక్రియలో భాగంగా బోధన పద్ధతులను పరిశీలించారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉపాధ్యాయుల కృషివల్లే ప్రభుత్వ పాఠశాలల విద్య బలోపేతం అవుతుందని ఉపాధ్యాయులు ఆత్మ సాక్షిగా పట్టుదలతో పని చేస్తే పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారుతుందని తద్వారా నాణ్యమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన అనేకమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్థితిగతులు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి పాఠశాలలో కల్పిస్తున్న వసతులను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిసేలా చేయాలన్నారు. రానున్న పదవ తరగతి ఫలితాల్లో జిల్లా నుండి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఫలితాలను పొందేందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులు కృషి చేయాలని చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల వారాంతపు టెస్టులు నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయుల హాజరై ప్రత్యేక దృష్టి పెట్టాలని సెలవు పై వెళ్తున్న ఉపాధ్యాయుడు ముందస్తుగా సెలవు మంజూరు చేయించుకోవాలన్నారు. ప్రతి నెల మూడో శనివారం పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల ఆక్టివిటీస్ ను తెలియజేయాలన్నారు. విద్యార్థులు ఇంటర్ పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని సమయాన్ని వృధా చేయకుండా విద్యపై దృష్టి సారించి ఉత్తమ ఫలితాలను పొందాలని ఆయన సూచించారు. ఆయన వెంట జిల్లా కేజీబీవీల పర్యవేక్షణ అధికారి శోభారాణి ఎంఈఓ మురళీ మోహనాచార్య తదితరులు ఉన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి ప్రోత్సాహకాలు అందించాలి

## - వీసీ ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పీయూ మేజర్‌న్యూస్:** బుధవారం పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ ఆడిటోరియంలో సోషల్ సైన్సెస్, కామర్స్, బిజినెస్ మానేజ్మెంట్ విభాగాలు మరియు సామాజిక సామరస్యత వేదిక ,భూమిలేని వ్యవసాయ కూలీల ఫోరమ్ లు సంయుక్తంగా భూమిలేని వ్యవసాయ కూలీల సామాజిక -ఆర్థిక సుస్థిరాభివృద్ధి పై కార్యక్రమం నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ,ప్రభుత్వాలు వ్యవసాయానికి మరిన్ని ప్రోత్సహకాలు అందించాలని, రోజు రోజుకి యాంత్రికరణ పెరిగిన నేపథ్యంలో గ్రామాలలో కూలీలకు పని దొరకక, ఇంకా నిరుపేదలు గా ఉన్నారని, అలాంటి పేద కూలీల కోసం ప్రభుత్వాలు, పరిశ్రమలు ముందుకు వచ్చి వ్యవసాయ రంగానికి పూర్వవైభవం తీసుకురావాలని అన్నారు. ముఖ్యవక్తలు శ్యామ్ ప్రసాద్, విజయ్ భాస్కర్‌లు మాట్లాడుతూ రైతు, కౌలు రైతు, కూలీల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, నీటి సౌకర్యం, పేదలకు భూ పంపిణీ చెయ్యాలని, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ చెన్నప్ప, కన్వీనర్ డా కుమారస్వామి అధ్యాపకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని ఏడో వార్డు కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం ఏడో వార్డు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని గుర్తు చేశారు, కౌన్సిలర్ గా గెలుపొందిన నాటినుండి వార్డు అభివృద్దే లక్ష్యంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నానని తెలిపారు, వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేదని తాను గెలిచాక ప్రజల ఇబ్బందులు తీర్చానని కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు తెలిపారు, ఏడో వార్డులో దాదాపు సి సి రోడ్లు, డ్రైనేజీ పూర్తయినట్లు పేర్కొన్నారు, కాలనీలో ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న స్తంభాలను తొలగించి కొత్త తంబాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, కాలనీలో ఎలాంటి సమస్య ఉన్న నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పరిష్కరిస్తున్నట్లు తెలిపారు, రానున్న రోజుల్లో ఏడో వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే కాన్వాయిని అడ్డుకున్న బిజెపి శ్రేణులు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** బిజెపి రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడికి నిరసనగా బుధవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ శ్రేణులు ఆందోళనలకు నిర్వహించారు ఈ సందర్భంగా మార్కండేయలిఫ్ట్ పనులను పరిశీలించడానికి వెళుతున్న నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి కాన్వాయిని అడ్డుకొని నిరసన తెలిపారు పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు బిజెపి పార్టీ శ్రేణులను చదరగొట్టి కాన్వాయని పంపించారు అనంతరం బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడులను సమర్థంగా తిప్పికొడతామని ప్రతి దాడులు చేయడానికి సైతం సిద్ధమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ మండల ప్రధాన కార్యదర్శి బాలస్వామి కడారి కృష్ణ శ్రీకాంత్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్మారక క్రికెట్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొల్లగుట్ట తాండ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వడ్త్యావత్ భాస్కర్ నాయక్ తమ్ముడైన కీర్తిశేషులు లక్ష్మణ్ నాయక్ జ్ఞాపకార్థం"కొల్లగుట్ట తాండ లక్ష్మణ్ నాయక్ స్మారక క్రికెట్ టోర్నమెంట్2025"పేరుతో ఈనెల10వ,తేదీ నుండి14వ తేదీ వరకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వడ్త్యావత్ భాస్కర్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మాజీ డిసిసి అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల ఇన్చార్జి జనంపల్లి దుష్యంత్ రెడ్డిని,మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగంను,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ ను,కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు నీలకంఠలను ఆహ్వానించినట్టు తెలిపారు.ఈకార్యక్రమంలో కాకర్జల తాండ కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు కేతావత్ సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్‌జిఎఫ్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు పారిజాత



**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** ఈనెల 10 నుండి 14వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో జరిగే 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ %ూ+ఖీ% అండర్ 17 జాతీయస్థాయి హ్యాండ్ బాల్ బాలబాలికల ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక లిటిల్ స్కాలర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని బి. పారిజాత మన రాష్ట్ర హ్యాండ్ బాల్ అండ్ 17 బాలికల జట్టులో తనలో ఉన్న ప్రతిభాను కనబరిచి తట్టుకో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల చైర్మన్ అరుంధతి రాయ్ అభినందించి మాట్లాడుతూ క్రీడలు పిల్లలలో మానసిక శారీరక అభివృద్ధిని పెంచుతాయని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని పాఠశాలకు జిల్లాకు గుర్తింపు తేవాలని విద్యార్థినినీ అభినందించారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్,వ్యాయామ ఉపాధ్యాయులు వి.వినోద్ కుమార్, అరున్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల యందు ముగ్గుల పోటీలు



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల యందు విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సబితా, కల్చరల్ కమిటీ మెంబెర్స్ సి. అనిత, సారిక, నవ్య, సునీత కలిసి రంగుల పోటీలను కళాశాల ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సబితా మాట్లాడుతూ పోటీలో పాల్గొన్న విద్యార్థినులను అభినందించారు. విద్యార్థినిలు సంస్కృతి, సంప్రయదాయాలు అద్దం పట్టేలా ఉత్సహంగా ముగ్గులు వేశారు. కల్చరల్ కమిటీ మెంబెర్ సి. అనిత ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందంవిద్యార్థినులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన బ్రైట్ స్టార్స్ పాఠశాల విద్యార్థి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా లో జనవరి ఐదు,ఆరవ తేదీలలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో జూనియర్ విభాగంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగంలో ఫైర్ ఫైటింగ్ రోబో అనే ప్రదర్శనలో,ఐజ బ్రైట్ స్టార్స్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న జర్మీ ప్రిన్స్ అనే విద్యార్థి అత్యంత ప్రతిభను కనబరిచి జనవరి ఏడవ తేదీ నుండి పదవ తేదీ వరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికయ్యాడు. ఇందుకు పాఠశాల కరస్పాండెంట్ జేపీ ఎస్తేర్ మాట్లాడుతూ పిల్లలను వారి యొక్క విజ్ఞానంలో ప్రోత్సహిస్తూ వారి మేధస్సు లో ఉన్న జ్ఞానాన్ని వెలికితీస్తూ వారిని భవిష్యత్తు తరాలకు దిక్సూచిగా మలచడమే మా పాఠశాల లక్ష్యమని అన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రి వారి పిల్లలలో ఉన్న జ్ఞానాన్ని గుర్తించి తదనగుణంగా వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తో పాటు అకాడమిక్ డైరెక్టర్ పి.దివ్య జ్యోతి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం
### - బీఆర్ఎస్ జిల్లా నేత వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యమేనని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ విమర్శించారు. బుధవారం ఆయన వనపర్తి లో విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి అలవి కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండానే ఎనలేని అప్పులు చేసి రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివాలా తీయించారని దుయ్యబట్టారు. కేసీఆర్ పదేళ్ళ పాలనలో సంపద సృష్టించి దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో ఉంచారని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని, కుంటి సాకులు చూపుతూ రైతు భరోసాను ఎగ్గొట్టడానికి కుయుక్తులు పన్నుతున్నారని దెప్పి పొడిచారు. మహిళలకు నెలకు రూ. 2,500 పింఛన్లు, కళ్యాణలక్ష్మి షాదీ మబారక్ లకు అదనంగా ఇస్తానన్న తులం బంగారం ఏమైందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు .రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడానికి ఓటర్లు సిద్దంగా ఉన్నారని వాకిటి శ్రీధర్ హెచ్చరించారు.

## ప్రతి కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రతికళాశాలలో మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వి జయేందిర బోయి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ హాల్ లో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంటే మాదక ద్రవ్యాల నియంత్రణకు యాంటీ డ్రగ్ కమిటీ లు ప్రతి కళాశాలలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు, అలాగే ఈ కమిటీ నెలవారీగా సమావేశం జరపాలని, జెండర్ సెన్సిటివిటీ పై అవగాహన కల్పించాలని సూచించారు. కళాశాలలో ఎవరైనా డ్రగ్స్, మత్తు పదార్థాల భారిన పడిన వారిని గుర్తించాలని, ప్రతి కళాశాలలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని తెలిపారు, విద్యార్థులకు డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు కళాశాలల ప్రిన్సిపల్ లను ఆదేశించారు. ఈ సమావేశానికి ఎస్.పి.జానకి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎస్పీ డి జానకి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి కౌసర్ జహాన్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా కె.కృష్ణ, ఎక్సైజ్,అటవీ,మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు, ఎస్వీఎస్ మెడికల్ కళాశాల, కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సభను బుధవారం లైబ్రరీ ఆడిటోరియంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాలమూరు యూనివర్సిటీ రానున్న రోజుల్లో నూతన భవనాలు, నూతన కోర్సులతో కలకలలాడుతూ వేలాది మంది విద్యార్థులకు దారి చూపే విధంగా యూనివర్సిటీ ఉండాలని అందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ప్రభుత్వం కూడా యూనివర్సిటీకి అభివృద్ధి చేయాలనే ఆలోచనతో లా కళాశాల ఇంజనీరింగ్ కళాశాలను రెగ్యులర్ అధ్యాపకులతో కూడిన కోర్సులను పెట్టడం సంతోషకరమని దీని ద్వారా అనేకమంది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను, న్యాయవిద్యను అందించే కేంద్రం యూనివర్సిటీ కావాలని ఆయన కోరారు .అతిథిగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ ,రిజి స్టార్ చెన్నప్ప మాట్లాడుతూ ,యూనివర్సిటీ అభివృద్ధికి విద్యార్థులు సంఘాల సహకారం కావాలని అకాడమిక్సు ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనసాగించే దానికోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాదర్ ,ఓ ఎస్ డి టు వైస్ ఛాన్సలర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, సి ఓ ఈ డాక్టర్ రాజకుమార్, ఎండి కళాశాల ప్రిన్సిపాల్ బషీర్ అహ్మద్, ఎమ్మెన్ ఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ, పియుజేఏసీ చైర్మన్ బత్తిని రాము విద్యార్థి సంఘాల నాయకులు గణేష్ మాదిగ, వంశీ, రాజేష్, ఆంజనేయులు, దాసు, కమలాకర్, రాము, శ్రీను ,నరేందర్, మహేష్, బద్రు ,సాయి అభినయ్, దుర్గ ,ప్రీతి ,పూజిత తదితరులు పాల్గొన్నారు.

## 11న మహాత్మా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ అచ్చంపేటకు రాక
### - డాక్టర్ శివార్చక విజయ్ కుమార్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఈ నెల 11వ తేదీన పట్టణానికి మహాత్మా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ రానున్నారని రిటైర్డ్ ప్రొఫెసర్, గాంధీ స్మారక నిధి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీ స్మారక నిది, గాంధీ కింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాపు బాటలో సత్యశోధన 1000 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేసుకుని, 100 వ రోజు అచ్చంపేటలో నిర్వహించే బాపు బాటలో సత్యశోధన యాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు జాతిపిత మహాత్మా గాంధీ, మరియు కస్తూర్బా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ రానున్నారని రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి, బాపు బాటలో సత్యశోధన అనే కార్యక్రమం ద్వారా 10%ూ% రోజులు 1000 కిలోమీటర్లు పాదయాత్రను పూర్తి చేసుకుంటున్న డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర వంద రోజుల పాటు, వెయ్యి కిలోమీటర్ల మేర ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గం, పట్టణాలు, అనేక గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, యువకులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను కలుసుకోవడం చాలా సంతోషం, సంతృప్తిని ఇచ్చిందన్నారు. గత సంవత్సరం అక్టోబరు 2న అలంపూర్‌లోని జోగులాంబ ఆలయం నుంచి ప్రారంభమైన బాపు సత్యశోధన యాత్రను పిల్లలు, రానున్న తరాల భవిత కోసం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ పాదయాత్రలో చేనేత వస్త్రధారణను ప్రోత్సహించడం, మద్యం, మత్తు మందుల వాడకాలను నివారించడం, స్వదేశీ వైద్యాన్ని ఆదిరించడం, సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం, యోగా, పౌష్టికాహారం, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్స హించడం, నైతిక, ఆధ్యాత్మిక విలువలతో కూడిన విద్య కోసం కృషి చేయడం, అహింస పునాదులుగా సమసమాజాన్ని స్థాపించేలా ప్రజలు, యువతీ యువకులు విద్యార్థులకు తన యాత్ర ద్వారా సూచించడం జరిగిందన్నారు. మహాత్మా మోహన్‌దాస్ కరంచంద్ గాంధీజీ చూపిన శాంతి, సత్యం, అహింసా మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈనెల 11వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు అచ్చంపేట పట్టణంలో నిర్వహించే బాపు బాటలో సత్యశోధన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి హాజరవుతారని, ఈ కార్యక్రమానికి గాందే యవాదులు, యువతీ, యువకులు, విద్యార్థులు, ప్రజలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై బాపు బాటలో సత్యశోధన యాత్ర ముగింపును విజయవంతం చేయాలని డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ కోరారు.

## విద్యార్థులను వైజ్ఞానిక రంగంలో ప్రోత్సహించాలి
### - డాక్టర్ అబ్దుల్ కలాం స్ఫూర్తి మొబైల్ సైన్స్ ల్యాబ్ ప్రదర్శన




**అమరచింత, మేజర్ న్యూస్:** విద్యార్థులలో దాగివున్న వైజ్ఞానిక నైపుణ్యతను ప్రోత్సహించేందుకుగాను ప్రభుత్వం ప్రత్యేకంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం స్ఫూర్తిగా ఎదోద్వాజ ఫ్లో స్పాట్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మొబైల్ సైన్స్ ల్యాబ్ ప్రదర్శనను బుధవారం అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. అమరచింత పురపాలక చైర్ పర్సన్ వి. మంగమ్మ నాగభూషణం గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి లు మొబైల్ సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, విజేత పాఠశాల, శిశు మందిర్, ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు. ఎదోద్వాజ ఫ్లో స్పాట్స్ సీఈఓ మధులాష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులను వైజ్ఞానిక రంగంలో ప్రోత్సహించేందుకుగాను డాక్టర్ అబ్దుల్ కలాం శాస్త్రవేత్తను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలోని 33 జిల్లాలలో మొబైల్ సైన్స్ ల్యాబ్ ను విద్యార్థులకు ప్రదర్శించేటట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులకు వైజ్ఞానిక సాంకేతికపై మధులాష్ బాబు అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శనలో 16 రకాల సాంకేతిక, వైజ్ఞానిక పరికరాలను విద్యార్థులు తిలకించారు. రోబోటిక్స్, వెదర్ స్పెషల్, సూపర్ కంప్యూటర్ లాంటి పరికరాలను విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎదోద్వాజ్ ఫ్లో టీం సభ్యులు శ్రీజా, అజయ్ రెడ్డి, రోహిత్, దిలీస్, సాయి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు అగ్రిప్ప, శ్రీనివాసులు, అనురాధ, వైడూర్యమ్మ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా నాయకులు సయ్యద్ కలాం పాషా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళు పూర్తి : రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లాలో వానాకాలం 2024-25 సీజన్‌లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోళ్ళు సాఫీగా పూర్తి చేసినట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తెలిపారు. జిల్లాలో 173 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఐ.కె.పి.ద్వారా 103,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలద్వారా 70, డి.సి.ఎం.ఎస్ ద్వారా 4 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రణాళిక బద్దంగా వానాకాలం సీజన్ 2024-25 లో కొనుగోళ్ళు సాఫీగా పూర్తి చేసినట్లు తెలిపారు. 19116 మంది రైతుల నుండి 91673.020 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు అత్యధికంగా సన్న రకం సాగు జిల్లాలో సన్న రకం ధాన్యం సాగు చేసి ప్రభుత్వం ప్రకటించిన 500 రూ.లు బోనస్ లబ్ధి పొందారు. దొడ్డురకం 29252.840 మెట్రిక్ టన్నులు,సన్న రకం ధాన్యం 62420.180 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసినట్లు తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యం కు 212.68 కోట్ల రూ.లు మద్దతు ధర చెల్లించ వలసి ఉండగా 204.89 కోట్ల రూ.లు రైతుల ఖాతాల్లో చెల్లింపులు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యం కొనుగోలు కు క్వింటాలుకు 500 రూ.లు బోనస్ ప్రకటించగా జిల్లాలో 29.01 కోట్ల రూ.లు బోనస్ చెల్లించ వలసి ఉండగా 19.77 కోట్ల రూ.లు రైతుల ఖాతాల్లో బోనస్ జమ చేసినట్లు తెలిపారు.

## పేట డిపో యందు ఘనంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ లో భాగంగా నారాయణపెట డిపో యందు బుధవారం రోజు డిపో మేనేజర్ లావణ్య , సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ షేక్ జానీ , మెకానికల్ ఇన్చార్జి చంద్ర నాయక్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటిలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు గ్రౌండ్ స్కూల్ విద్యార్థినిలు మరియు డిపో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. వారికి కేటాయించిన స్థలంలో అందమైన రంగురంగుల ముగ్గులు వేసి డిపో ప్రాంగణమంత అందంగా అలంకరించారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి డిపో మేనేజర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జి వహీద్ కంట్రోలర్ ఆంజనేయులు రవికుమార్ చాంద్ పాషా సెక్యూరిటీ కానిస్టేబుల్ మహమ్మద్ ఖాజా సల్మాన్ డిపో ఉద్యోగులు, పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం

### - విశ్రాంత డిఇఓ డాక్టర్ ఎస్ విజయ్ కుమార్



**తెలకపల్లి మేజర్ న్యూస్:** సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందామని జిల్లా విశ్రాంత విద్యాధికారి డాక్టర్ శివార్చన విజయ్ కుమార్ అన్నారు. సత్యశోధన పాదయాత్రలో భాగంగా బుధవారము మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి జెడ్పిపిహెచ్ఎస్ పాఠశాలకు చేరుకొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మద్యం, మత్తుమందు వాడకాలను నివారించాలని, స్వదేశీ వైద్యాన్ని ఆదరించి, సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి ప్రకృతి పర్యావరణం జీవ వైవిధ్యాన్ని కాపాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు డు సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులు కృష్ణయ్య శివ తెలకపల్లిస్థానిక నాయకులుకొమ్ము ఆనంద్ భారీగారి శివశంకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్లూ ఇండియా పార్టీ అధికార ప్రతినిధిగా రవితేజ గౌడ్





**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్ల పట్టణానికి చెందిన శాగంటి రవితేజ గౌడ్ బ్లూ ఇండియా పార్టీ అధికార ప్రతినిధిగా నియామకం అయ్యారు. ఆపార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్‌గౌడ్‌బాచుపల్లిలోనిపార్టీ కార్యాలయంలో బుధవారం నియామకపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రవితేజ గతంలో కాంగ్రెస్ పార్టీలో అనేక సంవత్సరాలు ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేశాడని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ మధ్యనే తమ పార్టీలో చేరడం జరిగిందన్నారు. రవితేజ పని విధానం నచ్చి రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించామన్నారు. అదే విధంగా రవితేజ గౌడ్ మాట్లాడుతూ బీసీ ,ఎస్ సి ,ఎస్ టి ,మైనార్టీలకు జనాభా దామాషా వార్డు మెంబర్ నుంచి పార్లమెంటు వరకు అన్ని రంగాలలోనూ అవకాశం కల్పించేలా బడ్జెట్ కేటాయించాలని, అప్పుడే సామాజిక న్యాయం చేకూరుతుందనే లక్ష్యంగా ఏర్పడ్డ బ్లూ ఇండియా పార్టీలో చేరటం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలపై కళా ప్రదర్శన

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు ఆర్ టీ ఓ సహకా రంతో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి.రషీద్ సూచనల మేరకు తెలంగాణ సాంస్కృతి క సారథి కళాకారులు బుధ వారం ఆర్టీవో కార్యాలయ ఆవరణలో బస్సు, లారీ, జీపు డ్రైవర్లకు, ద్విచక్ర వాహ నదారులకు రోడ్డు భద్రత నియమాల గురించి, రోడ్డు ప్రమాదాల గురించి కళాకారులు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించా రు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని కారు నడిపే వాళ్ళు సీట్ బెల్టులు వేసుకోవాలని వాహనానికి సంబంధించి సరైన ధ్రువపత్రాలను తమ దగ్గర ఉంచుకోవాలని తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ టి ఓ మేఘా గాంధీ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రవిశంకర్, కిరణ్, ఎర్ర నరసింహ, ఎర్ర బాలయ్య, చల్లా లక్ష్మి, అరుణ, సుగుణ, రాధా జ్యోతి, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలి

### - గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలోని సంక్రాంతి పండుగ సందర్భంగా మల్దకల్ మండలం ప్రీమియర్ లీగ్ – క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. మండల నాయకులు, క్రికెట్ క్రీడాకారులు ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే క్రికెట్ ఆడిన క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగింది. విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రికెట్, కబడ్డీ లో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడడం జరిగినది. ఇలాగే భవిష్యత్తులో ఇండియా క్రికెట్ టీమ్‌కు కూడా సెలెక్ట్ కావాలి అని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు ప్రతి ఒక యువత చదువుతోపాటు క్రీడారంగంలో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రీడల వల్ల మనకు శారీరకంగా మానసికంగా దృఢత్వం లభిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో యువకులు కబడ్డీ తోపాటు క్రికెట్ క్రీడల్లో కూడా ఎక్కువనే పుణ్యత చెబుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు క్రికెట్ క్రీడల్లో మంచి ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో అంతర్జాస్థాయిలో మంచి క్రీడా ప్రదర్శన వేయాలి మా ఊరు, మీ తల్లిదండ్రులకు గద్వాల కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్య రెడ్డి ,విక్రమ్ సింహారెడ్డి,మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, %రాజూ% వైస్ ఛైర్మన్ విష్ణు, మండలం పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రెడ్డి, అజయ్, వెంకటేశ్వర్ రెడ్డి వెంకటన్న, నరేందర్, మధు, చంద్రశేఖర్, లక్ష్మన్న, సవారన్న,కురుమన్న, నారాయణ,ఆంజనేయులు, జీవన్ రెడ్డి ఆంజనేయులు, పరశురాముడు , భగీరథ వంశీ, కిరణ్,బద్రి, మహేష్ , జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ప్రవీణ్, మండలం యూత్ అధ్యక్షుడు తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హిందు దేవాలయాలకు రక్షణ కరువు



### - నవగ్రహ దేవతామూర్తులను ధ్వంసం చేసిన దుండగులు
### - ఘటన స్థలం వద్ద క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ బృందాలతో విచారణ



**చిన్నంబావి మేజర్‌న్యూస్:** దుండగులు నవగ్రహ విగ్రహాల ధ్వంసం చేసిన సంఘటన చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం శివాలయం దగ్గర చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి సోమవారం గుర్తుతెలియని వ్యక్తులు శివాలయం ముందర ఉన్న నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేశారు. ధ్వంసమైన విగ్రహాలను కుప్ప చేసి పెట్టారు . కొన్ని రోజుల క్రితం ఇదే ఆలయంలో గర్భగుడిలో ఉన్న శివలింగాన్ని కొంత భాగాన్ని పగలగొట్టి తీసుకెళ్లిన ఘటన మరవకముందే ఇప్పుడు ఇలా దీంతో గ్రామంలో అలజడి రేగింది. గతం లో ఇదే ఆలయంలో దాడి జరిగితే పోలీసులు వచ్చి పరిశీలించి కేసులు నమోదు చేశారే కానీ నిందితులను గుర్తించకపోవడంలో విఫలమయ్యారని గ్రామస్థులు ఆరోపించారు ఎన్నో శతాబ్దాల చరిత్ర ఉన్నటువంటి శివాలయనికి ఇలాంటి విధ్వాంసాలు హిందు దేవాలయాలకు రక్షణ కరువయ్యాయని వాపోతున్నారు. ఇంచార్జ్ ఎస్సై రాణి మాట్లాడుతూ దేవాలయాల పై దాడులు జరగడం చాలా బాధాకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మేము చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని వదిలిపెట్టిన పరిస్థితి లేదని చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు . ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలన్నారు. ఎవరు ఆందోళనకు గురి కావద్దని సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్స్ అదేవిధంగా మెయిన్ రోడ్ లో ఉన్న సిసి కెమెరాలను కూడా పరిశీలిస్తున్నామని ఈ చర్యకు పాల్పడిన దుండగులను గుర్తిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలిస్ బృధాలతో పాటు గ్రామస్థులు, యూవకులు, వున్నారు.

# 2025 సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆర్డిఓ రాంచందర్ నాయక్





**నర్వ మేజర్ న్యూస్:** సూర్య దిన పత్రికు సంబంధించిన 2025 క్యాలెండర్ను బుధవారం రోజు నర్వ మండల తహసి ల్దార్ కార్యాలయం లో సూర్యదినపత్రిక క్యాలెండరు నారాయణపేట జిల్లా ఆర్డీవో రామ్ చందర్ నాయక్ మరియు తాసిల్దార్ మల్లారెడ్డి, ఎస్సై కుర్మయ్య చేతుల మీదగా ఆవిష్కరించారు. జనం గొంతుకగా పని చేస్తున్నదని, పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలని, నారాయణపేట ఆర్డిఓ రాంచందర్ నాయక్, అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మరియు పోలీస్ స్టేషన్ లో 2025 నూతన సంవత్సరానికి స్వాగతం వలుకుతూ,క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ఉన్న పత్రికల్లో సూర్య దినపత్రిక ప్రత్యేక స్థానం అన్నారు. పత్రికలు ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ప్రజలు ప్రభుత్వాల మధ్య సుబంధాలను వారధిగా పత్రికలు కీలక పాత్ర పోషించాలన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు, ప్రజలకు చేరవేయండంలో పత్రిక పాత్ర కీలకమని అన్నారు. మీడియా ప్రతినిధులు ఎంతో బాధ్యతతో సమాజంలో సమాచార ప్రసరింప చేస్తున్నారని తెలిపారు. పత్రికా మిత్రులు రాగ ద్వేషాలకు తావు లేకుండా అక్షరమే ఆయుధంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సంవత్సరం అంతయు ప్రజలకు, అన్ని శుభలే జరగాలని, సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డి వెంకటన్న, మీసేవ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి - అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** ఈజీ మనికి అలవాటు పడ్డ సైబర్ నేరగాళ్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని విద్యార్థుల తల్లిదండ్రులే టార్గెట్‌గా మోసాలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ అన్నారు. బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు మారిన టెక్నాలజీతో ఫోన్లు, కంప్యూటర్ సాధనంగా నేరపూరిత చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తెలియని ఫోన్ నెంబర్ల నుంచి వాట్సప్ కాల్ గాని, వీడియో కాల్ గాని వస్తే స్పందించవద్దని అన్నారు. బ్యాంకు వివరాలు, ఓటిపి వివరాలు గాని ఎవరికి చెప్పకూడదు అని అన్నారు. చదువుకున్న తల్లిదండ్రులు లక్ష్యంగా నేరగాళ్లు డిజిటల్ అరెస్టుకు పాల్పడుతున్నారని అన్నారు. ఉచిత ఆఫర్లను ఎరగా వేసి పాల్పడుతున్నారని, తద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు మానసిక వేదనకు, ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. మీ ఫోన్లకు గుర్తు తెలియని అనుమానిత వ్యక్తులు వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు లేదా మీరు మోసపోయినప్పుడు భయాందోళన చెందకుండా 100 గాని, 1930 టోల్ ఫ్రీ నెంబర్లకు వెంటనే ఫోన్ చేయాలని అన్నారు. విద్యార్థులు కూడా తల్లిదండ్రుల కలలను నిజం చేయడానికి మంచిగా చదువుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, పోలీసులు, కళాశాల సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఛలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడి

**- బీజేపీ ఎస్టీ సెల్ నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలింపు**





**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ పిలుపుమేరకు నిరసన పేరుతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుండాల్లాగ వ్యవహరిస్తూ బీజేపీ రాష్ట్ర కార్యాలయం ముట్టడి చేయడాన్ని ఖండిస్తూ బుధవారం జిల్లా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ముట్టడిలో భాగంగా పోలీసులు గిరిజన నాయకులను అరెస్టు చేసి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, వెంటనే సిఎం రేవంత్ రెడ్డి, ఇన్చార్జ్ మహేష్ కుమార్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి సురేందర్ నాయక్, కోశాధికారి రఘు నాయక్, సోషల్ మీడియా కో కన్వీనర్ శంకర్ నాయక్, జడ్చర్ల ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మోహన్ నాయక్, ప్రభు నాయక్, తుకారాం నాయక్, రమేష్, ప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి కార్యాలయంపై దాడి హేయమైన చర్య ముందు ఇచ్చిన హామీలు అమలు చేయండి?

**బిజెపి మండల అధ్యక్షుడు సత్యనారాయణ**




**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** రైతు భరోసా రైతు రుణమాఫీ విషయంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామాలు ఆపి తక్షణమే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దమ్ములేక బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండ లతో దాడికి ప్రేరేపించి అధికార దుర్వినియోగం చేస్తూ ఇలా దాడులు చేయడం దుర్మార్గమని భారతీయ జనతా పార్టీ దామరగిద్ద మండల అధ్యక్షుడు సత్యనారాయణ మండి పడ్డారు ప్రభుత్వము పాలనలో నిబద్ధత లేక పాలనలో విఫలమై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నియంతలాగా వ్యవహరిస్తుందన్నారు తక్షణమే ఇలాంటి ఘటనలకు కారకులైన కాంగ్రెస్ గుండాలను పోలీసులు అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలన్నారు కార్యక్రమంలో కందెన్ పల్లి మాజీ ఎంపిటిసి అంజి సజనాపూర్ అశోక్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నా మహిళ, అనాథలైన ఇద్దరు పిల్లలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కొంకలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, కొడుకు కథనం మేరకు మండ్ల జ్యోతి ( 28 ) అనే మహిళా భర్త సంజీవయ్య 8 ఏండ్లక్రితం మృతి చెందారు. వీరికి కృష్ణవంశీ, శివతేజ ఇద్దరు కొడుకులు ఉన్నారు. వారికి అన్నితానే అయి జ్యోతి జీవనం సాగిస్తుంది. కానీ ఏమైందో తెలియదు బుధవారం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పెద్ద కొడుకు కృష్ణవంశీ దగ్గరికి వచ్చి, ఇంటి తాళం ఇవ్వమని అడుగుతూ బాబు బాగా చదువుకో, తమ్ముడిని జాగ్రత్త చూసుకో అంటూ చెప్పి వెళ్లిందని , మధ్యాహ్నం పిల్లలు ఇంటికి వెళ్లి చూడగా, ఇంట్లో తన తల్లి ఉరేసుకొని ఉండడంతో గమనించి, చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వడంతో స్థానికులు ఇంటి తలుపులు పగలగొట్టడం జరిగింది. ఇదంతా గమనిస్తున్న శివతేజకు ఏం జరుగుతుందో అర్థం కాక, అమ్మకు ఏమైంది అన్న అంటూ అడగడంతో అమ్మ దేవుడి దగ్గరికి వెళ్ళింది. ఇక రాదు, ఇక అన్ని నేనే అంటూ కృష్ణవంశీ రోదిస్తున్న దృశ్యాన్ని, గ్రామస్తులను ఒక్కసారిగా కంటతడి పెట్టించింది. తల్లి తండ్రి ఇద్దరు మరణించడంతో అనాథలైన ఈ చిన్నారులను ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చేర్పించి, చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామంలో చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన పోర్ల నర్సిములు వయసు 36 సంవత్సరాలు ఈనెల 6న దాసర్ దొడ్డి గ్రామంలో ఉర్సు సందర్భంగా అదే గ్రామానికి చెందిన బంధువైన కంకేరి రంగప్ప ఇంటికి రావడం జరిగింది. ఈనెల 7న రాత్రి సమయంలో బహిర్భూమికి వెళ్లి కాలుజారి చెరువులో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి : జిల్లా ఎస్పీ శ్రీ టి .శ్రీనివాస రావు ఐపిఎస్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాల లోపు బడి ,ఈడు ,కొచ్చిన పిల్లలు బడిలో ఉండాలని, చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మోహం లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, జిల్లాలో ఎవరైనా బాల ,బాలికలను హోటల్స్ , షాప్స్ లలో బాలకార్మికులుగ పనిలో పెట్టుకున్న, వ్యవసాయ , ఇతర పనులలో పెట్టుకున్న అట్టి వారి పై కఠినంగా వ్యవహరించి క్రిమినల్ కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ టి . శ్రీనివాస రావు ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ -%ఁ×% బృందం రోడ్డుపై భిక్షాటన చేస్తున్న చిన్నారులను, హోటల్స్, షాప్స్,ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలో పని చేస్తున్నా బాల కార్మికులను , మరే ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన వదిలివేయబడిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందని అన్నారు. ఆపరేషన్ స్మైల్-%ఁ×% బృందం ఈ రోజు నిర్వహించిన తనిఖీలో గద్వాల్ మండలం కుర్వపల్లి గ్రామ శివారు లో పరుశురాముడు అను భూ యజమాని తన మిరప చేనులో బాల , బాలికలతో పనులు చేస్తుండగా ఆపరేషన్ బృందం ఇంచార్జి ఎస్సై కేశవ రావు, లేబర్ అధికారి- మోహిన్, ఐసిడిఎస్ అధికారి, లక్ష్మీ దేవి, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి- కళావతి, ఎన్జీవో ,లత మరియు పోలీస్ బృందం రిస్క్ చేసి వారిని పట్టుకొని విచారించగా స్కూలు మాని 250/- రూపాయలకు మిరప చేనులో బాల కార్మికులుగా పని చేయించుకుంటున్నట్లు గుర్తించడం జరిగింది, ఇట్టి చర్య బాలకార్మిక చట్టం ప్రకారం నేరం కావున వారిని ఆపరేషన్ స్మైల్ బృందం తీసుకువచ్చి సి డబ్ల్యూ సి( చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) ముందు హాజరుపరచి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేసి తిరిగి స్కూలు కు వెళ్ళేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే చిన్నారులను బాల కార్మికులుగా పనిలో పెట్టుకున్నా పరుష రాముడు పై కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా భిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, జిల్లా లో ఎవరైనా 18 సంవత్సరాల లోపు చిన్నారులకు బలవంతంగా పని చేయించిన, ఒంటరిగా బాధపడుతున్న బాలలను చూసినప్పుడు, ఆశ్రయం అవసరమైన బాలలను తప్పిపోయిన మరియు వదిలివేయబడిన బాలలను చూసినప్పుడు, శారీరకంగా మానసిక మరియు లైంగిక దోపిడికి గురవుతున్న బాలలను, ఆర్థికంగా దోపిడీకి గురవుతున్న బాలకార్మికులను చూసినప్పుడు, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, ఆపరేషన్ స్మైల్ బృందానికి ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ అనేది ఉండనే ఉండదు.





**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** డిజిటల్ అరెస్ట్ అనేది ఉండనే ఉండదు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి సైబర్ జాగృక్త దివస్ లో భాగంగా బుధవారం నాడు జిల్లా లో గల అన్నీ పోలీస్ స్టేషన్ పరిధి లలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా కేంద్రం స్వామీ వివేకానంద డిగ్రీ కళాశాలలో సైబర్ అవగాహన కార్యక్రమం నందు %ఙఞ% వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్ %ఙఞ% సుదర్శన్ రెడ్డిలు ప్రత్యేకంగా డిజిటల్ అరెస్టు మోసాల గురించి ఇందులో వివరించడం జరిగినది. సైబర్ నేరగాళ్ళు గుర్తుతెలియని కాల్స్ చేసి మీ ఆధార్ కార్డ్ లేదా మీ ఫోన్ నెంబర్ లేదా మీ బ్యాంక్ అకౌంటు నెంబర్, మనీ లాండరింగ్ లేదా డ్రగ్ ట్రాఫికింగ్ లేదా సైబర్ నేరాలలో ఉపయోగించబడినది అని బెదిరించి వాట్సప్ కానీ స్కైప్ ద్వారా గాని వీడియో కాల్స్ చేసి ప్రభుత్వ అధికారుల యూనీఫార్మ్ లు ధరించి నకిలీ ఎఫ్ ఐ ఆర్, నెంబర్ లు, నకిలీ అరెస్ట్ వారెంట్ లు మరియు నకిలీ కోర్టు ఆర్డర్ లు చూపించి "డిజిటల్ అరెస్ట్" అని బయపెట్టి అమాయకుల యొక్క బ్యాంక్ అకౌంటు లలో నుండి వారి అకౌంటు లలోకి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయించుకుంటారు. అసలు డిజిటల్ అరెస్ట్ అనేది ఉండనే ఉండదు అని వారికి చెప్పడం జరిగినది, వాటికి సంబందించిన విషయాల పై వారికి ఉన్న సందేహాల పై నివృత్తిని కల్పించడం జరిగినది. అలాంటి కాల్స్ వచ్చినపుడు ఎలా ఉండాలో ఈ క్రింది జాగ్రత్తలు తెలిపారు. సైబర్ క్రైమ్ కి గురి అయితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి గాని www.cybercrime.gov.inకి ఫిర్యాదు చేయండి. సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుంది, బాధితులకు బాసటగా నిలుస్తుంది, ఫ్రాడ్ రిజిస్టర్ చేయడానికి వాట్సాప్ నెంబర్ 8712672222 కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. డిజిటల్ అరెస్టు నుండి ఇలా రక్షించుకోవాలి...గుర్తుతెలియని వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ కి స్పందించవద్దు. ఫేక్ కాల్స్ కు వెంటనే స్పందించవద్దు ప్రశాంతంగా ఆలోచించండి. కాల్స్ ను అనుమానించి ఓటిపి లేదా వ్యక్తిగత వివరాలను తెలపవద్దు. అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే 1930కి గాని www.cybercrime.gov.inకి ఫిర్యాదు చేయండి. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ %ఙఞ% సుదర్శన్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ గోపాల్, కళాశాల ప్రిన్సిపల్, కళాశాల అధ్యాపకులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు మరియు 250 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ సమస్య లపై కలెక్టర్ కు వినతి పత్రం అందించిన అఖిలపక్షం కమిటీ నాయకులు



**ఐజ మేజర్ న్యూస్ :** బుధవారం ఐజ మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ మరియు డీఎంహెచ్ఓ సిద్దప్ప లకు వివిధ సమస్యలపై అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అయిజ 30 పడకల హాస్పటల్ కొత్త భవనం పై వెంటనే ప్రారంభించాలి. రాత్రి సమయంలో సరైన లైట్లు వెలగడం లేదు. ఆసుపత్రికి వస్తున్న ప్రజలకు పేషెంట్లకు వాడుకోవడానికి నీటి సౌకర్యం చాలా తీవ్రంగా ఉన్నది. దీనిపై చాలాసార్లు అధికారులకు విన్నవించుకున్న ప్రభుత్వం స్పందించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వంలో అసౌకర్యాలు ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి నూతన భవనాన్ని ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేయడం జరిగింది. జిల్లా అధికారులు నూతన భవనానికి ప్రభుత్వం నిధులు తక్కువగా విడుదల చేయడం వలన ఆ భవనం అసంపూర్తిగా నిలిచిపోయినది దానికి మరోసారి బడ్జెట్ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా వైద్యాధికారులు కలెక్టర్ అధికారుల నుండి నివేదిక 50 లక్షలు మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగింది. వచ్చిన వెంటనే భవనాన్ని పూర్తి చేసి ప్రజలకు అందరికీ అందుబాటులో ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఆంజనేయులు, నాగర్ దొడ్డి వెంకట రాములు,పల్లయ్య, రంగు మద్దిలేటి,శరణప్ప, అశ్వ మారెప్ప,చిట్టెం కృష్ణ తదితరులు అందరూ పాల్గొనడం జరిగింది.

## జిల్లా పరిషత్ పాఠశాలకు అర్వో ప్లాంట్ ను ఏర్పాటుచేసిన డాక్టర్ మురళీధర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సురక్షిత మంచినీరు అందించుటకై ఆర్వో ప్లాంట్ ను ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్ ఏర్పాటు చేశారు గత కొద్ది రోజుల క్రితం ఇచ్చిన మాట ప్రకారం విద్యార్థులకు మంచినీరు అందించాలన్న ఉద్దేశంతో ఆర్వో ప్లాంట్ అయినా ఖర్చును విరాళంగా ఇచ్చి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు ప్లాంటును బుధవారం డాక్టర్ మురళీధర్ తో పాటు సతీమణి డాక్టర్ శారద లు ప్రారంభం చేశారు ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ పనిచేసే ఉపాధ్యాయ వర్గం ఉంటే దాతలకు కొదవలేదని గుర్తు చేశారు ఈ విధమైన పరిస్థితులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు సేవలు అందించడం ఆనందంగా సంతృప్తిగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమానికి వచ్చిన పాఠశాల పూర్వ విద్యార్థి ఎల్ ప్రకాష్ తమ వంతుగా బాలికల పాఠశాలకు మంచినీటి ప్లాంటును ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు హైదరాబాద్ డిసిపి మధుకర్ స్వామి హాజరై విద్యార్థుల సామర్థ్యాన్ని ఐక్యూ ప్రశ్నల ద్వారా ప్రశ్నించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు లైన్స్ క్లబ్ అధినేత రఘునాథరెడ్డి హెచ్ఎం రమాకాంత్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు సత్తార్ వనపర్తి ఎస్సీ సెల్ నెంబర్ గంధం నాగరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అతిథులకు సత్కరించారు.

## పర్యావరణహితంగా మెలుగుదాం



**కోస్గిమేజర్ న్యూస్:** నిత్య జీవితంలో చేసే ప్రతి పనిని పర్యావరణ హితంగా ఉండేలా చేయడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చని పాఠశాల యువ పుడమి నాయకుల సమన్వయకర్త వర్ల మల్లేశం అన్నారు. పాఠశాల విద్యాశాఖ, హరిత విప్లవ మండలి సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగుతున్న యువ పుడమి నాయకుల సమావేశం బుధవారం కోస్గి మండలం మీర్జాపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం భూ గ్రహం మాత్రమే జీవులు నివసించేందుకు అనుకూలంగా ఉందని వాటికి కావలసిన గాలి, నీరు, ఆహారం, పర్యావరణం నుండే లభిస్తుందని గుర్తు చేశారు. పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంచాలని, అరుదైన మొక్కలను సంరక్షించాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని ఈ సమావేశంలో తీర్మానించారు. అనంతరం పుడమి పత్రిక సంపుటిని, ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన పలు కార్యక్రమాలను ఆదర్శంగా పరిగణిస్తూ పుడమి పత్రికలో ముద్రించడాన్ని వీక్షించిన విద్యార్థులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అకౌంట్లో 500 బోనస్ జమ చెయ్యాలి
## కోతలాబాద్ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు అమ్మిన రైతులకు ప్రభుత్వం వెంటనే 500 బోనస్ రైతుల అకౌంట్లో జమ చేయాలని కో త లాబాద్ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాసంగి సీజన్లో వరి నాట్లు వేయడానికి రైతులు దగ్గర డబ్బులు లేక చాలా ఇబ్బందిగా ఉన్నారని తెలియజేశారు. అదేవిధంగా కొంతమందికి రైతులకు వరి ధాన్యం డబ్బులు పడలేక నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. కొంతమంది రైతులకు బోనస్ వేయకుండానే వరి ధాన్యం డబ్బులు రైతు ఖాతాలో జమ చేశారని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ఖాతాలో బోనస్ వెంటనే జమ చేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

## సమస్యలు తీర్చాలని వీసీకి బోదనేతర సిబ్బంది వినతి



**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** బుధవారం పాలమూరు యూనివర్సిటీ పరిపాలన భవనంలో విసి జి ఎన్ శ్రీనివాస్ కు బోధనేతర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.త్వరలో సీఎం తో అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో జరిగే భేటీలో తమ ఉద్యోగ సమస్యలు ప్రస్తావించాలని విన్నవించారు. వీసీ మాట్లాడుతూ,మీటింగ్ ఏజెండా లో బోధనేతర సిబ్బంది అంశాన్ని చేర్చి చర్చిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ ,వైస్ ప్రెసిడెంట్ పర్వతాలు ,ప్రధాన కార్యదర్శి బూరన్న , తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్.ఐ విక్రమ్




**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై విక్రమ్ పేర్కొన్నారు.బుధవారం ఆయన ప్రజలకు అవగాహన కల్పిస్తూ,సైబర్ నేరాలు, డ్రగ్స్,రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,ముఖ్యంగా విద్యార్థులు యువత ఆన్లైన్ గేమ్లు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఫోన్ కు వచ్చినటువంటి ఓటీపీలు,లింకులను ఓపెన్ చేయొద్దని,ఆన్లైన్లో డబ్బులు కోల్పోయినట్లయితే టోల్ ఫ్రీ నంబర్1930కు సమాచారం ఇవ్వాలన్నారు.

### దేవరకద్ర మండల కేంద్రంలో సబ్ రిజిస్టార్ కార్యాలయం ఏర్పాటు
### చేయాలనీ ఎమ్మెల్యే జిఎంఆర్ కు వినతిపత్రం అందజేత



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ మండల నాయకులు బుధవారం నాడు.దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు. జి .మధుసూదన్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేశారు. వారు సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేసి విధంగా చొరవ తీసుకుంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి.
## ఎస్సై మాధవరెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ఎం కళాశాలలో సైబర్ జగుర్త దివాస్ సందర్భంగా సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాధవ రెడ్డి విద్యార్థులకు సైబర్ నేరాల గురించి, డయల్ 100, 1930 టోల్ నెంబర్, నార్కోటిక్ డ్రగ్స్ నేరాల గురించి క్షుణ్ణంగా వివరించారు. మత్తు పదార్థాలకు యువత బానిస కాకూడదని పలు సూచనలు చేశారు, ఒక లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

## యంగ్ ఇండియాకే బోల్ పోస్టర్ల ఆవిష్కరణ




**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం యంగ్ ఇండియాకే బోల్ సీజన్-5 పోస్టర్లను యువజన కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ అవేజ్ అహ్మద్ మాట్లాడుతూ ఆలిండియా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలోపాల్గొనేందుకు ఆసక్తిగల యువత ఐవైసీ వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, దేశంలో సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషి పై 90 సెకండ్లతో కూడిన ఉపన్యాస వీడియోను అపలోడ్ చేయాలని కోరారు. ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి బహుమతులు అందజేస్తామని,యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంధ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు సంజీవ రెడ్డి, ఇంతియాజుద్దీన్, మహబూబ్నగర్ అసెంబ్లీ అధ్యక్షులు సల్మాన్, జడ్చర్ల అసెంబ్లీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ముస్తాక్ అలీ, వంశీ, పవన్ కల్యాణ్, శ్రీశైలం , గణేష్, కృష్ణ, నీలకంఠ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు
## - ఎంఎఓ కృష్ణ కిషోర్




**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్ రద్దు చేసి షాప్ సీజ్ చేస్తామని మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని కొండాపూర్ రోడ్డులోని శ్రీలక్ష్మి ఏజెన్సీ విత్తనాల దుకాణంలో ఆయన తనిఖీ నిర్వహించగా,ప్రభుత్వ అనుమతి లేని"కనకధార"కంపెనీకి చెందిన కూరగాయ విత్తనాలను విక్రయిస్తున్నట్టు గుర్తించారు.ప్రభుత్వ అనుమతి వచ్చేవరకు విత్తనాల చట్టం1966,సెక్షన్14 ప్రకారం దుకాణం సీజ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## టీపీసిసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్గా ఆరేళ్ల అనిల్ గౌడ్



**చారకొండ: మేజర్ న్యూస్ :** చారకొండ మండల కేంద్రానికి చెందిన అడ్వకేట్ ఆరేళ్ల అనిల్ గౌడ్ టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ జాయింట్ కన్వీనర్గా బుధవారం నియమకమయ్యారు. ఈసందర్భంగా టీపీసీసీ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం ఆశోక్ గౌడ్ అనిల్ గౌడ్ నియమక పత్రాన్ని అందజేశారు. అనిల్ గౌడ్ నియమకం పట్ల కుటుంబ సభ్యులు, మండల నాయకులు, అనిల్ గౌడ్ స్నేహితులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామీణ వైద్యుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం గ్రామీణ వైద్య సేవకుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు శ్రవణ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి తహిర్ పాషా,గండీడ్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల గౌరవ అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్,ఉపాధ్యక్షులు ఆంజనేయులు,సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశం గురువారం స్థానిక పారిశ్రామిక వాడలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10-30 గంటలకు నిర్వహించే ఇట్టి సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని,జిల్లాలోని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## టీజియుఎస్ క్యాలెండర్ను ఆవిష్కరించిన
## జిల్లా అడిషనల్ కలెక్టర్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** బుధవారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం 2025 జిల్లా క్యాలెండర్ను ఎస్‌వికేఎం పోలేపల్లి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ జరుగుతున్న సందర్భంలో జిల్లా అడిషనల్ కలక్టర్ శివేంద్ర ప్రతాప్,జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ లు ఆవిష్కరించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ,తండా పాఠశాలల్లో గిరిజన ఉపాధ్యాయులు బాధ్యతయుతంగా పనిచేసి వారి యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దవలసిన బాధ్యత ఎంతో ఉంది అన్నారు.డిఇఓ మాట్లాడుతూ ,తండా పాఠశాలలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ఆలోచనలు చేయడం జరుగుతుంది .అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ,మండపాఠశాలలను రేషనల్లైజేషన్ నుంచి మినహాయించాలి సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికార సెలవు దినముగా ప్రకటించాలి అన్నారు.ఈ కార్యక్రమములో ది ఈ ఓ ప్రవీణ్ కుమార్ ,ఎంఈఓ మంజుల ,గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు నార్య నాయక్ ,జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి తారా సింగ్,హీరా లాల్ రాష్ట్ర నాయకులు సేవ్య నాయక్ కృష్ణ నాయక్. జిల్లా నాయకులు రఘు నాయక్ శ్రీనివాస్ నాయక్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారాయణ రవి,శంకర్, బాల్కోటి, బాలు, రాధిక శోభ మరియు గిరిజన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పై నుండి పడి వ్యక్తి మృతి.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ట్రాక్టర్ పై నుండి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కల్వకుర్తి లో చోటు చేసుకుంది. బుధవారం రెండవ ఎస్సై రామ్ చందర్ జి తెలిపిన వివరాలు తెలకపల్లి మండలం ఆలేరు గ్రామానికి చెందిన చింతల తిరుపతయ్య మంగళవారం రాత్రి కల్వకుర్తి నుండి తెలకపల్లి వైపు వెళ్తుండగా లింగసానిపల్లి గ్రామ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పడంతో ట్రాక్టర్ టైర్ కింద పడి మృతి చెందడం జరిగిందని ఎస్సై వెల్లడించారు, మృతుని భార్య చింతల లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ ఎస్సై రామచందర్ జి పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాద నివారణ చర్యలపై సహకరించాలి
## - ఆలంపూర్ సీఐ రవిబాబు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాద నివారణ చర్య పై ప్రతి డ్రైవర్, ప్రజలు సహకరించాలని ఆలంపూర్ సిఐ రవిబాబు అన్నారు. బుధవారం రోజు అలంపూర్ పోలీస్ స్టేషన్లోని ప్రజలు, డ్రైవర్ల ,సమావేశంలో ఆలంపూర్ ఎస్సై వెంకటస్వామి అధ్యక్షతనలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ రవిబాబు మాట్లాడుతూ, గద్వాల్ జిల్లా సూపరిండెంట్ టి. శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు, జిల్లా డిఎస్పి మొగులయ్య, సూచనలు మేరకు, అలంపూర్ పోలీస్ స్టేషన్ లో, అలంపూర్ సిఐ మరియు ఎస్ఐ , ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మీటింగ్ నిర్వహించి, మీటింగ్ హాజరైన వారికి రోడ్డు ప్రమాద నివారణ చర్యలకై, వారికి తగిన సూచనలు చేయడం జరిగింది. అలాగే రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల గురించి వివరించి, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని, ఎవరికైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 కి కానీ సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి రవి బాబు, అలంపూర్ ఎస్సై వెంకటస్వామి , ఏ ఎస్ ఐ భాష, పోలీస్ సిబ్బంది మరియుఅలంపూర్ టౌన్ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెగా రెడ్డి జన్మదిన వేడుకలు





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి జన్మదిన వేడుకలను కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రాన్ని బస్టాండ్ దగ్గర కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ యువజన కాంగ్రెస్ జిల్లా ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్ కే వెంకటయ్య మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు మహిళా సంఘం అధ్యక్షురాలు ఉప్పరి వెంకటమ్మ మేస్త్రి బాలయ్య బ్రదర్ శాంతయ్య కర్రెల శ్రీరాములు కొంకలి కృష్ణయ్య ఖాలిక్ తెలుగు బాలయ్య హోటల్ కోదండము గంటా వెంకట్ రెడ్డి బైండ్ల భాస్కర్ ఎండి బాలపిరు శివాలు వాల్మీకి యాదగిరి ప్రేమ్ కుమార్ ఉప్పల్ యాదగిరి నాగరాజు కవెల రాములు పర్వతాలు శ్రీశైలం కొంకల వెంకటేష్ దేవుని విష్ణువర్ధన్ కర్ణాకర్ చరణ్ కుమార్ చంద్రయ్య పెంటారావు వేమారెడ్డి వెంకటరెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
9 జనవరి 2025

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు సేంద్రీయ వ్యవసాయ మహిళా రైతు లావణ్య కు రాష్ట్రపతి నుంచి ఆహ్వానం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఈనెల 26న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు "ఎటు హెూమ్ రాష్ట్రపతి" కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కార్వంగా గ్రామానికి చెందిన సేంద్రీయ వ్యవసాయ మహిళా రైతు కే లావణ్య రమణారెడ్డికి భారత రాష్ట్రపతి నుంచి ఆహ్వానం రావడంతో ఆ ఆహ్వాన పత్రికను మహిళ రైతుకు బుధవారం సాయంత్రం అందజేసినట్లు నాగర్ కర్నూల్ సబ్ డివిజన్ అధికారి సృజన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ ఎంవో మహిముద్ ఖాన్, బ్రాంచ్ పోస్టుమాస్టర్లు ప్రియాంక, జి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘారెడ్డి జన్మదిన సందర్భంగా, మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.అనంతరం 10వ తరగతి విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు.

## జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలుతెలిపిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పెద్దమందడి గ్రామంలో ఈరోజు మన వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి జన్మదినం సందర్భంగా ఈరోజు మన జన హృదయ నేత తూడి మెగా రెడ్డి జన్మదిన వేడుకలు ఎంతో అత్యంత వైభవంగా పెద్దమందడి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ వెంకట స్వామి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి ఆర్టీసీ డ్రైవర్ జయరాములు వాకిటి నరేష్ రవి టైలర్ రాఘవేంద్ర నందిమల్ల కురుమూర్తి ప్రవీణ్ రెడ్డి ల రాజశేఖర్ హనుమంతు లు ప్రజలకు పండ్లు ఫలహారాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పలు గ్రామాలలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ప్రజా నాయకుడు ఎమ్మెల్యే మేఘారెడ్డి కి జన్మదిన వేడుకలు శ్రీరంగాపురం మండల పరిధిలో పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రజల మనిషి ప్రజల కోసం తపించిపోయే వ్యక్తి ఆపద కలిగిందన్న అవసరం వచ్చిందన్న నేనున్నానంటూ ముందుకు వచ్చి చేయూతనందించే మహెూన్నతమైనవ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల బి సి సెల్ ప్రెసిడెంట్ పలుస రాజ గౌడు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న, మండల ఎస్ టి నాయకులు బలరాం నాయక్, వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య నాయుడు, కంబాలాపురం గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ దడగుంట మల్లేష్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, అంకె వెంకటయ్య నాయుడు, వెంకటయ్య యాదవ్, నాగసానిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు చిన్న గోవిందు, బాలబ్రహ్మం, అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు మేఘన్న అభిమానులు పాల్గొనడం జరిగింది.

## రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న నాగసానిపల్లె యువకులు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వనపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిస్వార్థ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో నాగసానిపల్లి గ్రామానికి చెందిన గొల్లవాల బాలబ్రహ్మం,గొల్ల రవి పాల్గొని రక్తాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తాన్ని ఇవ్వడం వల్ల శరీరంలో కొత్త రక్తం ఏర్పడి రోగనిరోధక శక్తి పెరుగుతుందని, శరీరం ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగసానిపల్లి రాజు యాదవ్,మండగిరి చిన్న గోవిందు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలల్లో రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశా లలలో రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశిం చారు. బుధవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనా న్ని పరిశీలించారు. పాఠశా లను చివరగా ఏ అధికారి విజిట్ చేశారని హెచ్ ఎం ను అడిగి తెలుసుకున్నారు. చివరగా ఎంపీడీఓ పాఠశా లను విజిట్ చేసినట్లు తెలు సుకున్న కలెక్టర్ విజిటర్ రిజిస్టర్ ను చూశారు. కానీ అందులో ఎంపీడీఓ విజిట్ చేసినట్లు సంతకం లేకపోవ డం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరైనా జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాఠశాల విజిట్ కు వస్తే వారితో రిజిస్టర్ లో సంతకాలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్ టేస్ట్ రిజిస్టర్, అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్, స్టూడెంట్ ఫుడ్ కమిటీ రిజిస్టర్, స్టాక్ రిజిష్టర్లను సక్రమంగా నిర్వ హించాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం టేస్ట్ చేసిన తర్వాత భోజనం ఎలా ఉందో రిమార్క్ ను రిజిస్టర్ లో రాయాలన్నారు. గుడ్, యావరేజ్, నార్మల్ ఇలా మూడు రకాల అభిప్రాయా లను తప్పనిసరిగా రాస్తేనే మరుసటి రోజు ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటా రని చెప్పారు. మోను పట్టిక ను చూశారు. 6వ తరగతి గదిలోకి వెళ్ళిన కలెక్టర్ విద్యార్థులు కిందకూర్చోవడం చూసి విద్యార్థులకు సరిపడా బెంచీలు లేవా అని ప్రశ్నించా రు. ఒక్కో తరగతిలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, తెలుగు, ఇంగ్లీష్ తరగతులను కంబైడ్ గా నిర్వహించడం వల్ల బెంచీలు సరిపోవడం లేదని హెచ్ ఎం తెలిపారు. అయితే ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు ?.. ఎంత మంది గైర్హాజరు అయ్యారో బోర్డు మీద రాయాలని ఉపాధ్యాయులకు సూచించా రు. పాఠశాల పై అ%శీ%తస్తు లో గల ఓపెన్ హాల్ కు ఎందుకు తాళం వేశారని అడిగారు. ఓపెన్ హాల్ నిర్మా ణం చేపట్టిన కాంట్రాక్టర్ తనకు బిల్లు చెల్లించలేదని హాల్ కు తాళం వేసుకుని వెళ్లారని డీఈఓ గోవిందరా జులు కలెక్టర్ కు తెలిపారు. నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్లు ఇచ్చినా ఇవ్వక పోయినా తాళం వేసుకుని వెళ్లరాదని, వెంటనే హాల్ ను తెరిపించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు రావాలని కలెక్టర్ ఆదేశిం చారు. అనంతరం పాఠశాల లో బియ్యం బస్తాలను కలె క్టర్ పరిశీలించారు. బియ్యం, వంటకు వినియోగించే సర కులను నిల్వ ఉంచే గది ఎల్ల పుడూ శుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. అలాగే రాగి జావ సామాగ్రిని కూడా ఆమె చూశారు. స్టాక్ నిల్వ ఉంచే గదిలో సెల్ఫ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గత నెల బియ్యం స్టాక్ ఎప్పుడూ వచ్చిందని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం వంటగది లోకి వెళ్ళిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు వండు తున్న అన్నం, పప్పు ను చూసి మెనూ ప్రకారం పప్పుతో పాటు కర్రీ కూడా వండాలని ఎందుకు వ%శీ%డ లేదని ఏజెన్సీ యువకులను నిలదీశారు. మెనూ ప్రకారమే బిల్లులు తీసుకుంటున్నారని అలాంట ప్పుడు మెనూ ప్రకారమే పెట్టా లని తేల్చి చెప్పారు. తమకు గత ఆరు నెలలుగా బిల్లులు రాలేదని వంట ఏజెన్సీ నిర్వా హకులు కలెక్టర్ కి తెలప డంతో సంతృప్తి చెందని ఆమె ఎన్ని సంవత్సరాలుగా ఏజెన్సీ నడుపుతున్నారని కలెక్టర్ ప్రశ్నించగా 20 సంవ త్సరాల నుంచి నడుపుతు న్నట్లు ఏజెన్సీ నిర్వాహకు రాలు చెప్పడంతో 6 నెలల బిల్లులు రాకపోతే మెనూ ప్రకారం భోజనం పెట్టరా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ పాటించని ఏజెన్సీ నిర్వాహకురాలికి మోమో జారీ చేయాలని డీఈఓ ను ఆదేశించారు. మొత్తం పాఠశా ల విజిట్లకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను పరి శీలించి, పూర్తిస్థాయిలో రిపో ర్ట్ తనకు ఇవ్వాలని డీ ఈ ఓ ను ఆదేశించారు. కార్యక్రమం లో స్థానిక తహసిల్దార్ అమ రేంద్ర కృష్ణ, మున్సిపల్ కమి షనర్ సునీత, పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వహణ సమన్వయకర్త యాదయ్య శెట్టి పాల్గొన్నారు.

# కిడ్నాప్ కేసును అభినందించిన జిల్లా ఎస్పీ



**అలంపూర్ మేజర్ న్యూస్ :** కిడ్నాప్ కేసును 24 గంటల లోపు ఛేదించిన సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ ని స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన బాధిత కుటుంబ సభ్యులు ఆపద సమయంలో పోలీస్ వారు అందించిన తక్షణ సేవలను ప్రజలు గుర్తించి సంతృప్తి వ్యక్తపరచడం ఏంతో అభినందనీయం అని జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్,అన్నారు. సోమవారం శాంతి నగర్ పట్టణానికి చెందిన కిరణం వ్యాపారి రమేష్ కిడ్నాప్ కేసును కేవలం 8 గంటలలో ఛేదించిన సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు, సన్నిహితులు బుధవారం జిల్లా ఎస్పీ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ,కిడ్నాప్ అయిన సంఘటన వివరాలు, పోలీస్ వారిని సంప్రదించిన అంశాలను బాధితుడిని, వారి భార్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ కిడ్నాప్ అయిన భర్త నుండి పోన్ రాగానే భార్య అనుమానాస్పదంగా భావించి వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వడం అభినందనీయం అని, వెంటనే పోలీస్ వారిని సంప్రదించడం ద్వారా పోలీస్ అధికారులు, సిబ్బంది, %ఐ% సెల్ సిబ్బంది ఏంతో శ్రమించి కేవలం 8 గంటలలో హైదరాబాదు వెళ్లి కేసును చేదించగలిగారు అని అన్నారు. ఇలా సమస్యలు వచ్చినప్పుడు ప్రతి మహిళ పోలీస్ స్టేషన్ ను గుర్తించుకొని వచ్చి జరిగిన అన్యాయం పై దైర్యంగా ఫిర్యాదు ఇవ్వగలగాలి అని అప్పుడే వీలైనంత త్వరగా పోలీస్ యంత్రాంగం సమస్యను పరిష్కరించే దిశగా కృషి చెయ్యడం జరుగుతుందని ఎస్పి అన్నారు. మిస్సింగ్ కేసులలో ముఖ్యంగా మహిళల మిస్సింగ్ కేసులలో పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తమై ఛేదించి విదంగా కృషి చేస్తుందని అన్నారు. శాంతినగర్ టౌన్ కు చెందిన కిరణం షాప్ యాజమాని మలే రమేష్ బాబు కు తాను అప్పు ఇచ్చిన నూగల రామయ్య గారి బావమరిది శ్రీనివాస్ ను అంటూ ఒక వ్యక్తి ఫోన్ చేసి మీకు మా భావ ఇవ్వాల్సిన అమౌంట్ వడ్డీ తో ఇస్తామని సోమవారము పోన్ చెయ్యగా అతను మాటలు నమ్మి రమేష్ బాబు హైదరాబాదు వెళ్లి అక్కడకు వచ్చాను అని పోన్ చెయ్యగా తాను రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో ఉన్నానని నాగోల్ చౌరస్తా కు వెళ్లు అక్కడ మా తమ్ముడు ఉంటాడు డబ్బులు ఇస్తాడు అని చెప్పగా వారి మాటలు నమ్మిన రమేష్ బాబు ఆరంఘర్ చౌరస్తా నుండి నాగోల్ కు వెళ్ళగా కు వెళ్ళగా అక్కడకు ఒక వ్యక్తి వచ్చి శ్రీనివాస పంపించాడు అనీ రమేష్ కు చెప్పి ఆదిత్య నగర్ లో ఉన్న ఇంటి వద్దకు వచ్చి డబ్బులు తీసుకుని వెళ్ళమన్నాడు అని చెప్పి రమేష్ ను తిసుకొని ఆటోలో ఒక ఇంటికీ వెళ్ళడం జరిగింది. ఇక్కడికి వచ్చాక ఇంట్లో నలుగురు వ్యక్తులు మంకీ క్యాపులు మరియు బ్లాక్ స్వెటర్స్ వేసుకొని ఉన్న వ్యక్తులు రమేష్ ను గట్టిగా పట్టుకొని కుర్చీలో కూర్చోబెట్టి చేతులు, కాళ్ళను తాడుతో కట్టి రూములో బంధించి చేతులతో కొట్టి ఫోన్ తీసుకొని మాకు డబ్బులు అవసరం ఉన్నాయి వెంటనే 50 లక్షల రూపాయలు కావాలి మీకు తెలిసిన వాళ్ళతో తెప్పించు లేదంటే నిన్ను చంపేస్తామని బెదిరించడ%శీ% జరిగింది. మరల కొద్దిసేపటి తర్వాత నీకు తెలిసిన దోస్తులు ఎవరైనా ఉంటే 10 లక్షల రూపాయలు క్యాష్ తెప్పించు లేదంటే ట్రాన్ఫర్ చేయించు అన్ని చెప్పగా, రమేష్ స్నేహితులైన శివ నారాయణ కి ఫోన్ చేసి పది లక్షల రూపాయలు తీసుకొని హైద్రాబాద్ కి తీసుకొని రమ్మని చెపించారు . మరియు రమేశ్ భార్య సుభాషిణి కు అనుమానం రాకుండా ఉండడం కోసం వాళ్లు రమేష్ యొక్క నెంబర్ నుండి తన భార్య ఫోన్ కి ఫోన్ చేయించి నాకు ఫిట్స్ వచ్చి కింద పడిపోయిన్నాను ఏమి కాలేదు డాక్టర్ వద్ద చూయించుకుని వస్తానని చెప్పమని చెప్పగా రమేష్ అదే విధంగా తన భార్యతో ఫోన్లో చెప్పించారు. ఇట్టి విషయంలో భార్యకు అనుమనం రాగ వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వగా శాంతి నగర్ ఎస్సై సంతోష్ ఇట్టి విషయం శాంతి నగర్ సీఐ టాటా బాబు, డి.ఎస్పి మొగిలయ్య,జిల్లా ఎస్పీ కి తెలియజేయగా జిల్లా ఎస్పీ వెంటనే ఇన్వెస్టిగేషన్ ప్రారంభించిన కేసును చేదించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. రమేశ్ ఫోన్ కాల్, ఇతర సాంకేతిక పరిజ్ఞాన%శీ% తో వారి లొకేషన్ ను శాంతి నగర్ పోలీసులు గుర్తించి ప్రత్యేక వాహనంలో ఇద్దరు కానిస్టేబుళ్లు ను అక్కడకు పంపించి రమేష్ ను బంధించిన ఇంటిని చేరడం జరిగింది. పోలీసులను చూసిన నిందితులు కొందరు పారిపోగా ఇద్దరినీ అదుపులోకి తీసుకుని మళ్లీ కారులో బాధితుడిని తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. పోలీసులు తీసుకున తక్షణ చర్య ద్వారా బాధితుడు ,కుటుంబ సభ్యులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నారాయణపేట జిల్లా పరిధిలో చైనా మంజా నిషేదం....!!




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలో చైనా మాంజ పై నిషేధం విధించడం జరిగిందని, జిల్లా లో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనతో తెలిపారు. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడం తో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని , చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని ఎస్పి తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు. జిల్లా పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## సంజయ్ ఇండెన్ గ్యాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో సంజయ్ ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర జాతీయ మాలల ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ కే భీమయ్య గౌడ్ సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా గ్యాంగ్ హనుమంతు మాట్లాడుతూ ఇండియన్ గ్యాస్ ఏజన్సీ వారు సన్మానించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా శాలువాతో పాటు శక్తి పీఠం డైరీ అందజేయడం జరిగింది భీమయ్యగౌడ్ మాట్లాడుతూ మునుముందు ఇంకా మీరు మీ కుల సంఘంలో అనేక పదవులు చేపట్టాలని అన్నారు.

## తల్పనూర్ లో నూతన 33/11 కె.వి ఉపకేంద్రం ప్రారంభించడానికి వస్తున్న భట్టి విక్రమార్క



**రేవల్లి మేజర్ న్యూస్ :** తల్పునూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 33/11 కె.వి నూతన ఉపకేంద్రం ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గురువారం వస్తున్నారని మండల విద్యుత్ ఏఈ శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు మెరుగైన 24 గంటల ఉచిత విద్యుత్ ను ప్రజలకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని, వ్యవసాయ అభివృద్ధి కి ప్రతి రైతుకు ఉచిత విద్యుత్ ను అందించాలని సదుద్దేశంతో, విద్యుత్ లో వోల్టేజ్ సమస్య లేకుండా నిరంతరాయంగా అందించాలనేదే ప్రభుత్వం నిర్ణయంమన్నారు. ఈ నూతన ఉపకేంద్రం లో 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫర్ ద్వారా మూడు 11కె వి పిడర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ 11కె వి పిడర్ లో మొత్తం కలిపి 148 ట్రాన్స్ఫార్మర్ల ద్వారా, తల్పనూర్ గ్రామం, తండా, లలో ఉన్న 1484 సర్వీసులకు, గృహ, వాణిజ్య,ఇండస్ట్రీయల్ కు, వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. నూతన సబ్ స్టేషన్ ఏర్పడడంతో తల్పనూర్ చుట్టుపక్కల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## బిజెపి మాజీ ఎంపీ రమేష్ బిధురి వెంటనే క్షమాపణ చెప్పాలి



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ రెడ్డి పిలుపుమేరకు ఏఐసీసీ అగ్ర నాయకురాలు, వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ పై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మఖ్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎంపీ రమేష్ భిధురి ని వెంటనే క్షమాపణ చెప్పాలని, బీజేపీ నుండి సస్పెండ్ చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఏఐసీసీ అగ్ర నాయకురాలు, వయానాడ్ ఎంపీ ప్రీయాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ భిధురి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే బిజెపి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్, మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రవీందర్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు అఫ్రోజ్, మక్తల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు వాకిటి భాస్కర్, మంగనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్, ఊట్కూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ రెడ్డి, కృష్ణ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సర్పరాజు, నర్వ మండల యువజన కాంగ్రెస్ పోలీస్అశోక్ గౌడ్, కృష్ణ వంశీ, వీరేశ్ గౌడ్, రమేష్ యాదవ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మండల, పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను సన్మానించిన మండల అధికారులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల అధికారులు స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు తాసిల్దార్ కృష్ణయ్య ఏపీఎం రామన్న ఇలా అధికారులు కలిసి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి.నీ మర్యాదపూర్వకంగా.కలిసి వారిని శాలువతో .సత్కరించి సన్మానించారు.

## పిల్లల పరిరక్షణ మనందరి బాధ్యత



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మంతన్ గోడ్ గ్రామంలో జిల్లా బాల రక్షక్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ సభ్యులు మాట్లాడుతూ బాలల హక్కుల గురించి వివరించి వాటిని కాపాడడం మనందరి బాధ్యత అని అన్నారు. బాల్యవిహాలు, బాల కార్మికులు లేని గ్రామంగా తీర్చిదిద్దడంలో గ్రామ ప్రజలందరి బాధ్యతని గుర్తు చేశారు. పిల్లలకు సమస్యలకు గురి అయితే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కి సమాచారం అందించాలని అన్నారు. అన్ని వేళలో అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్కూల్ హెచ్ఎం, స్కూల్ పిల్లలు, మహిళా సంఘ సభ్యులు, ఆశ వర్కర్ అంగన్వాడి టీచర్లు, పంచాయతీ సెక్రెటరీ, జిల్లా బాలల పరిరక్షణ సభ్యులు, జి నరసింహులు, కవిత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ జాతర హుండీ లెక్కింపు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ బ్రహ్మోత్సవాలు (జాతర)ఈనె3 తేదీ నుండి 7తేదీ వరకు ఘనంగా జరిగాయి, బుధవారం అమ్మవారి జాతర హుండీ లెక్కించగా 92,815 రూపాయల నగదు రూపంలో,మిశ్రమ బంగారం 000-002-096, మిశ్రమ వెండి000-334-025 కానుకలుగా వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఎస్ఐ విక్రమ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మైనుద్దీన్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కట్ట వీరాంజనేయులు,మైసమ్మ పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు బక్క బాలయ్య,పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ కార్యాలయంపై దాడి సరైనది కాదు
### బీజేపీ మహిళ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి లావణ్య

**చారకొండ, జనవరి 8 (ఆంధ్రజ్యోతి)** హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సరైనది కాదని బీజేపీ మహిళ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి. తిరుమల లావణ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని అన్నారు. బీజేపీ కార్యాలయంపై దాడులు హేమమైన చర్య అని ఆరోపించారు. బీజేపీ కార్యాలయంపై దాడి చేసిన వారిని వెంటనే ఆరెస్టు చేయాలని అన్నారు. రైతులకు అందించేరైతు భరోసాను ఏలాంటి షరతులు లేకుండా అమలు పరుచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు తదితర అంశాలపై వివరిం చారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చింతపల్లి కిరణ్ గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సురకారపు అనిల్ గౌడ్, బీజేపీ నాయకులు శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.



**శ్రీరంగపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగరాల 1వ సెంటర్ లో బుధవారం వనపర్తి అభివృద్ధి ప్రదాత వనపర్తి ముద్దుబిడ్డ తూడి మేఘా రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు గ మరియు ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాల గ్రామ అధ్యక్షులు ఆంజనేయులుతో కలిసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, నాగరాల గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు మరియు నాగరాల కాంగ్రెస్ నాయకులు... గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

**- విద్యార్థులు ఆకర్షణకు గురికాకూడదు. - ఎస్సై బి నరేష్**



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అప్రమత్తత అవసరమని ఎస్సై బి నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సివిల్ఆర్ విద్యాసంస్థలో జూనియర్ కళాశాల విద్యార్థులకు నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు డిజిటల్ అరెస్ట్ ల గురించి తెలకపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్సనల్ లోన్స్ ఇస్తామని, ఆన్లైన్ లో వచ్చే మెసేజ్ లకు ఎవరు ప్రలోభ పడరాదని వివిధ రకాల గిఫ్టులు మీకు వచ్చాయని మెసేజ్ ఓటిపి చెప్పండి అని అడిగినప్పుడు ఎవరు కూడా ఓటిపి చెప్పకూడదని సూచించారు. ఇలాంటి సంఘటనలను ఎదురైతే వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, 100 కు సమాచారం ఇవ్వాలని, గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 కు సమాచారం అందజేయాలని తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆన్లైన్ లో డబ్బులు వేయండి అని అడిగితే ఎవరు కూడా ఆకర్షణకు గురికాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మర్యాద ప్రకాష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్ల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించడం హర్షనీయం..



**వెల్దండ మేజర్ న్యూస్ :** వీటి రోడ్ల నిర్మాణం కోసం కొట్లాది రూపాయలు వెచ్చించడం అర్షనీయమని మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, వెల్దండ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ లు అన్నారు. బుధవారం వెల్దండ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి నిదులు విడుదల చేయడంతో మండల ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారని వారు అన్నారు. మండల కేంద్రాలకు బీటీ రోడ్లు నిర్మించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చెరువుతో ముందుకు వెళ్తున్నారని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మండలంలో ఎక్కడ మట్టి రోడ్డు అనేది లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలాధ్యక్షుడు మోతిలాల్. పర్వత్ రెడ్డి. అలీ. మట్ట వెంకటయ్య గౌడ్, ఎర్ర శీను. తిరుపతి రెడ్డి. రామచంద్రయ్య. రామస్వామి, రాజు యాదవ్. పాండు నాయక్. పూల్ సింగ్ నాయక్. పుల్లయ్య తదితరులు ఉన్నారు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాచూరు గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయడం పట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు గున్నెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో గజమాలవేసి సత్కరించారు. ఎన్ని ఏళ్లుగా గ్రామస్తులు బీటీ రోడ్డు నిర్మాణం రాచూరు గ్రామస్తుల కళ అని దానిని నెరవేర్చేందుకు నిధులు విడుదల చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి గ్రామస్తులందరం ఎల్లకాలం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు గున్నెల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## జక్లేర్‌ను మండలంగా ప్రకటించాలని ఎంపీ డీకే అరుణకు వినతి పత్రం అందజేత



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జక్లేర్ గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ బుధవారం మహబూబ్‌నగర్ యం.పీ డీకే అరుణకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి సత్య శ్రీనివాసులు, మాధవరావు ,ఓం ప్రకాష్ అనంత్ రెడ్డి, బాల్ రెడ్డి, లింగారెడ్డి, దామోదర్, బాలరాజ్, రాజేందర్ రెడ్డి, అంజి, శేఖర్ రెడ్డి జైపాల్ రెడ్డి ఉన్నారు.

## ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోండి : కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకు లాల్లో ప్రవేశాల కోసం విద్యార్థి నీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకు లాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించ నుందని తెలిపారు. గురుకు లాల్లో విద్యను అభ్యసిం చదల్చిన బాలబాలికలు ఆన్లైన్లో ఫిబ్రవరి 1వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకో వాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేం దుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపా రు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంట ల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్స రానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్ల లో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురు కులంలో 9వ తరగతిలో ప్రవే శాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలు గునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీసి కాలనీ ధారికోసం స్తల పరిశీలన చేసిన ఆర్డీఓ



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ తహసీల్దార్ కార్యా లయం ప్రాంగణంలో బిసి కాలనీకి ధారి కోసం గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆర్డీఓ రాంచందర్ నాయక్ నర్వ మండల కేంద్రంలో బుధవారం రోజు తహసీల్దార్ కార్యాలయం వెనక బాగంలో ఉన్న బీసి కాలనీకి ధారి వదలాలని ఇటీ వల ఎమ్మెల్యె తో కలిసి ఇల్లా కలెక్టర్ కు కాలనీ వాసులు ఇచ్చిన పిర్యాదు మెరకు కలెక్టర్ ఆదేశానుసారంగా బుదవారం నారాయణ పేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రాంచెందర్ నాయక్ నర్వ కు వచ్చి అట్టి స్తలాన్ని పరిశీలించారు, తహసీల్దార్ మల్ రెడ్డి, ఆరై మల్లేష్ లు గ్రామస్తుల అద్వర్యంలో స్తల పరిశీలన చేశారు, ఏదో ఒక్క పక్కనుండి కాలనీకి 20 పీట్ల దారి వది లెందుకు నివేదికను జిల్లా కలెక్టర్ కు అందిస్తాము అన్నారు, కలెక్టర్ నిర్ణయం అనంతరం ధారికి హదులు చూపుతామని ఆర్డీఓ తెలిపారు. అనంతరం పెదకడూర్ గ్రామం సమీపంలోని సర్వె 242 లోని ప్రభుత్వ భూమిలో నాలుగు ఎకరాలు సోలార్ ప్లాంట్ కొరకు స్థల పరిశీలన చేశామని తెలిపారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, జగన్మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, శరణప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి ఏదుట్ల పర్యటనను పరిశీలించిన కలెక్టర్



**గోపాలపేట మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గురువారం మండల పరిధిలోని ఏదుట్ల సబ్ స్టేషన్ ప్రారంభించనున్న సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఏర్పాట్లను పరిశీలించారు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు ఆదేశించారు ఉదయం 33/11 కే వి సబ్ స్టేషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు కలెక్టర్ వెంట ఆర్డిఓ సుబ్రహ్మణ్యం విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస్ వనపర్తి తాసిల్దార్ రమేష్ రెడ్డి గోపాల్పేట తాసిల్దార్ తిలక్ రెడ్డి ఎస్సై నరేష్ కుమార్ ఎంపీడీవో శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## 10 తేదీనవైకుంఠ ఏకాదశి

**గోపాలపేట మేజర్న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శుక్రవారం నాడు వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తర ద్వారా దర్శన కార్యక్రమం నిర్వహించబడనని కార్యనిర్వాహకులు తెలిపారు కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకోవాలని కోరారు.

## భూసేకరణను వేగవంతం చేయాలి : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణ ప్రక్రియపై, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణి,ల్యాండ్ కే సులు, కోర్టు కేసులుపై, జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తహసిల్దార్లు, ,నీటిపారుదల శాఖ అధికారుల,జాతీయ రహదారుల అధికారులతో, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ జిల్లాలోని వివిధ సాగునీటి ప్రాజెక్టుల కు సంబంధించిన భూసేకరణను వేగవంతం చేయాలని క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో పరిష్కరించేటట్లు, చూడాలని అధికారులను ఆదేశించారు. సర్వే అధికారులు త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత ఆర్డీవో , తహసిల్దార్ ప్రజల నుంచి ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన తెలియజేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా మర్లపాడు తండా, కేశ్య తండా, తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలోనీ జాతీయ రహదారి కొరకు కావలసిన భూసేకరణను వేగవంతం చేయాలని నిర్ణీత సమయంలో భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని, అధికారులను ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల్లోని మ్యుటేషన్, పీఓబీ, సక్సెషన్, కోర్టు కేసులు, టీఎం 33 మాడ్యూల్స్ ల పరిష్కారంలో వేగం పెంచి సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులను సరైన విధంగా పరిశీలించి, ఆ ఫైల్ లను తిరిగి పంపించాలని ఆదేశించారు. అదే విధంగా ఆయా భూములకు చెందిన సంబంధిత పత్రాలతో పాటు ఫీల్డ్ పొజిషన్ నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను తాహసిల్దార్లు తమ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదయోగ్యమైన ప్రతి దరఖాస్తును వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు మండలాల వారీగా రెవిన్యూ, ధరణిలోని వివిధ మడిల్స్ అంశాలపై తాసిల్దారులు, ఆర్డిఓ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్లు తమకు ఎదురయ్యే సాంకేతిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగాసాంకేతిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్కృషి చేస్తామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు, తహసిల్దార్లు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఇందిరమ్మ ఇంటి నమూనా భవనానికి భూమి పూజా చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్








**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని బుధవారం నాడు ఎంపీడీవో కార్యా లయం ఆవరణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట కట్టుబడి ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు,గతంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత మా ప్రభుత్వమే అన్నారు, ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు, ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేయడం జరిగినది లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు ఊరురు తిరిగి సర్వే చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే ఈరోజు దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ భూమి పూజ చేయడం జరిగినదన్నారు.. ఈ.కార్యక్రమంలో టీపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంజల్ రెడ్డి, ఫరూక్ , జవహర్, దేవస్థానం చైర్మన్ బీసు నరసింహ రెడ్డి, కొండఆంజన్ కుమార్ రెడ్డి, కోన రాజశేఖర్, చందు గౌడ్, కొండ శ్రీనివాస్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మీ ప్రథమ బాధ్యత : జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్





**ఐజ మేజర్న్యూస్:** బుధవారం రోజున జిల్లా కలెక్టర్ జనరల్ వార్డ్,ఫార్మసీ, ల్యాబ్ వంటి విభాగాలను తనిఖీ చేసి, ఆసుపత్రి సేవలు, ప్రసవాల సంఖ్య, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రిఫరల్ రిజిస్టర్, ప్రతిరోజు నమోదవుతున్న ఔట్‌పేషెంట్ల వివరాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆరోగ్య కేంద్ర సిబ్బందితోసమావేశమై రోగులకు మెరుగైన సేవలు అందిం చాలని ఆదేశించారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో అవసరమైతే గద్వాల జిల్లా ఆసుపత్రి కి రిఫరల్ అందించాలని తెలిపారు. ఔట్ పేషెంట్లకు సమగ్ర వైద్య సేవలు అందించడంతో పాటు, అన్ని పరీక్షలు వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో నీటి సమస్యతో పాటు చిన్న చిన్న పనులన్ని కూడా వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అదనపు 30 పడకల వార్డు నిర్మాణ పనులను పరిశీలించి, పెండింగ్ పనులపై అధికారుల నుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అవసరమైన ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం అయిజ నుండి అలంపూర్ చౌరస్తా రహదారి పరిస్థితిని పరిశీలించారు. రహదారి మరమ్మతులు వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని, పనులను పూర్తి చేసేలా పరిశీలన నిర్వహించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డి.ఎం.హెచ్.ఓ సిద్దప్ప, డాక్టర్ విష్ణు, టి.ఎస్.ఏం.ఐ.డి.సి ఈ.ఈ జైపాల్ రెడ్డి, రహీముద్దీన్, ఆర్ అండ్ బీ ఈఈ ప్రగతి, కిరణ్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడాది అవుతున్న గృహాలక్ష్మి ఊసేది



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నా గృహాలక్ష్మి ఊసే లేదని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వెంకట్ నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆరు గ్యారంటీ ల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గృహాలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు నెలకు రూ 2500 ఇస్తానన్న ముఖ్యమంత్రి హామీ ఏమయిందని అన్నారు.ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు దాటినా ఏ మహిళకు ఇంతవరకు 2500 రూపాయలు ఇవ్వలేదని,13 నెలలకు 32500 రూపాయలు ప్రతి మహిళకు ప్రభుత్వం బాకీ ఉందని అన్నారు.అబద్ధపు హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి ఇప్పుడు పథకాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకొనే మహిళలకు గృహాలక్ష్మి పథకం కింద ఇస్తానన్న డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోనేరు సాయప్ప,కండేటి వెంకట్ రాములు తదితరులున్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757